PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 112 | విజయవాడ, ఆదివారం 24 నవంబర్ 2024 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 24 November 2024 | Rs

కరుగుతున్న విదేశీ మారక నిల్వలు

- నాలుగు నెలల కనిష్టానికి పతనం

3

జైస్వాల్ సిక్సర్ల ప్రపంచ రికార్డు

పెర్త్: భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా జరిగిన తొలిటెస్ట్‌లో ఓ రికార్డును తన పేర లిఖించుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు (34) బాదిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లైయన్ బౌలింగ్‌లో సిక్సర్ బాది ఈ ఫీట్‌ను అందుకున్నాడు. అంతకుముందు ఈ ఆల్‌టైమ్ రికార్డు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు బ్రెండన్ మెకల్లమ్ (33 సిక్స్‌లు) పేరిట ఉండేది. అతడు 2014లో 33 సిక్సర్లు బాదాడు. అలాగే ఆస్ట్రేలియాపై ఇదే రెండో అత్యధిక భాగస్వామ్యం(172పరుగులు) కాగా.. తొలి వికెట్‌కు ఆసీస్ గడ్డపై 57ఏళ్ల ఆడిన భారత ఓపెనర్ల జంట ఇదే.

అధికార పార్టీలదే హవా

జార్ఖండ్, మహారాష్ట్ర రెండు చోట్లా అధికార పార్టీలే మళ్లీ గెలిచాయి. గిరిజనులు ప్రాబల్యం అధికంగా ఉన్న జార్ఖండ్‌లో ఈ సారి ఎలాగైనా పాగా వేయాలని బిజెపి ఎంతగా విద్వేషాలను రెచ్చగొట్టినా, ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్‌ను జైలులో పెట్టినా, ఆ పార్టీలో చీలికకు ఎన్ని పన్నాగాలు పన్నినా జార్ఖండ్‌లో ఆ పార్టీ పప్పులుడకలేదు. ఈ కుట్రలు కుతంత్రాలను దీటుగా ఎదుర్కొని జెఎంఎం నేతృత్వంలోని ఫ్రంట్ మరోసారి విజయకేతనం ఎగరవేసింది. మహారాష్ట్రలో మాత్రం ఇటీవలి లోక్‌సభ ఎన్నికలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. లోక్‌సభ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తిన్న బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి ఆశ్చర్యకరమైన మెజార్టీతో విజయం సాధించింది. కాంగ్రెస్, శివసేన (యుబి) కూటమికి ఇది ఊహించని ఎదురుదెబ్బ.

-ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో 'మహాయుతి'

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గాను బిజెపి-శివసేన నేతృత్వంలోని మహాయుతికి 235 స్థానాలు లభించాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) 49 స్థానాలకే పరిమితమైంది. ఇతరులు 4 సీట్లు గెలుచుకున్నారు. మహాయుతిలో బిజెపికి 132, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు 57, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపికి 42, జనసురాజ్య శక్తికి 2 లభించాయి. ప్రతిపక్ష ఎంవిఎలో కాంగ్రెస్ 16, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన 20, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి 9 స్థానాలలో విజయం సాధించాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో కేవలం 125 శాసనసభ స్థానాలలో మాత్రమే ఆధిక్యత కనబరచిన ఎన్‌డిఎ ఇప్పుడు ఏకంగా 235 సీట్లను సొంతం చేసుకోగలిగింది. రాష్ట్రంలో మొత్తం 48 పార్లమెంటరీ స్థానాలు ఉండగా ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డిఎకు కేవలం 17 మాత్రమే లభించిన విషయం తెలిసిందే.

లోక్‌సభ ఎన్నికలలో పేలవమైన ప్రదర్శన

కుర్చీ కోసం కుస్తీ

కనబరచిన స్థానాలలో ఇప్పుడు మహాయుతి కూటమి గణనీయమైన విజయాలను నమోదు చేసుకోవడం గమనార్హం. గతంలో ఆధిక్యత కనబరచిన స్థానాలను నిలుపుకుంటూనే మరోవైపు ఎంవిఎకు గట్టి పట్టున్న ప్రాంతాలలో కూడా మహాయుతి పాగా వేసింది. మహారాష్ట్రలో ముస్లింల ప్రాబల్యం అధికంగా ఉన్న 31 నియోజకవర్గాలలో కూడా ఎన్‌డిఎ తన ఆధిక్యతను చాటుకుంది. మహాయుతి కూటమిలో బిజెపి 149, షిండే సేన 81, అజిత్ పవార్ ఎన్‌సిపి 59 స్థానాలకు పోటీ చేశాయి. ఎంవిఏలో కాంగ్రెస్ 101, శివసేన (యుబిటి) 95,

మిగతా 5లో

దహానులో సిపిఎం రెండోసారి జయకేతనం

5

జార్ఖండ్‌లో జెఎంఎం ఫ్రంట్

రాంచి: ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జార్ఖండ్‌లో జెఎంఎం ఫ్రంట్ విజయ దుందుభి మోగించింది. శాసనసభలోని మొత్తం 81 స్థానాలలోనూ జెఎంఎం నేతృత్వంలోని కూటమికి 51 సీట్లు లభించాయి.

బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ 27 స్థానాలకే పరిమితమైంది. ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు. ఇండియా వేదికలోని జెఎంఎం 31, కాంగ్రెస్ 16, ఆర్‌జెడి 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఎన్‌డిఎలోని బిజెపి 24, ఎజెఎస్‌యు 1, లోక్ జనశక్తి (రామ్‌విలాస్) 1, జెడి (యు) 1 స్థానాల్లో గెలుపొందాయి. సిపిఐఎంఎల్ (ఎల్) 2, జార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారి మోర్చా 1 స్థానంలో గెలిచాయి.

బిజెపి విద్వేష ప్రచారానికి చెక్

సాంతాల్ పరగణాలో జెఎంఎం ఘనవిజయం

ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కట్టారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల పేరుతో ముస్లింలను

విజయసంకేతం చూపుతున్న హేమంత్ సోరేన్ , కల్పన

లక్ష్యంగా చేసుకొని బిజెపి సాగించిన విద్వేష ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. ఆదివాసీలు, ఇతర జార్ఖండ్ సమాజాలు ఇండియా వేదికకే జై కొట్టాయి. ముఖ్యమంత్రి మయా సమ్మాన్ యోజన పథకం, విద్యుత్ బిల్లుల బకాయిల రద్దు, వ్యవసాయ రుణాల మాఫీ వంటి నిర్ణయాలు ప్రజలను విశేషంగా ప్రభావితం చేశాయి.

మయా సమ్మాన్ యోజన పథకం కింద రాష్ట్రంలోని 18-50 సంవత్సరాల మధ్య వయస్కులైన మహిళలకు ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయల ఆర్థిక సాయాన్ని

మిగతా 5లో

వయనాడ్‌లో ప్రియాంక రికార్డు మెజారిటీ

5

అమరావతి విస్తరణ

- మూడుదశల్లో విజయవాడ, గుంటూరు, తెనాలి విలీనం?

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిని మరింత విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం,. ప్రస్తుతం 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రతిపాదిత నగరాన్ని 534 కి.మీకు విస్తరించాలని భావిస్తున్నట్లు తెలిసింది. మంగళగిరి, విజయవాడలతో పాటు గుంటూరు, తెనాలి నగరాలను కూడా రాజధానికి అనుసంధానం, విలీనం చేయడం ద్వారా భవిష్యత్‌లో భారీ మెట్రోపాలిటన్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. తొలివిడతలో భాగంగా రాజధానిలో కీలకమైన పనులు పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మధ్యలో ఆగిపోయిన పనులు పూర్తి చేసేందుకు కనీసంగా రెండున్నర సంవత్సరాల కాలపరిమితిని విధించారు. ఈ పనులు ప్రారంభమైన వెంటనే చుట్టుపక్కల నగరాలను అమరావతికి విలీనం చేయడంపై దృష్టి సారించారు. దీనికోసం కార్యాచరణ రూపొందించేదిశగా సిఆర్‌డిఏ అడుగులు వేస్తోంది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. తొలివిడతలో రాజధానిలో సదుపాయాల కల్పన, రెండో విడతలో చుట్టుపక్కల నగరాల అభివృద్ధి అనుసంధానం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇన్నర్‌రింగురోడ్డుకూ అనుమతి రావడంతో దీనికి అనుగుణంగా దాని మధ్యలో ఉన్న ప్రాంతం మొత్తాన్ని కలిపేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఇప్పటికే ఇన్నర్‌రింగురోడ్డుకు సర్వే నెంబర్లు కూడా ప్రకటించారు. కేంద్రం కూడా నిధులు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో అతిత్వరలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని పరిధిలోకే ప్రస్తుతమున్న విజయవాడ కార్పొరేషన్, తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీతోపాటు, కీలకమైన మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కూడా రానుంది. వీటిల్లో విజయవాడ నగరంలో సుమారు 61.88 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉంటే, మంగళగిరి



తాడేపల్లి 194.41 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. తాడిగడప 5.23 చదరపు కిలోమీటర్ల పరిధిలోనూ, కొండపల్లి 11.58 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనూ ఉంది. రెండోవిడతగా ఇన్నర్‌రింగురోడ్డు మధ్యలో ఉండే ఈ ప్రాంతాలన్నీ అమరావతికి పూర్తిస్థాయిలో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌కు కూడా ఎంటిఎంసి శివారుగా ఉండే నంబూరు, అలాగే మంగళగిరి, కృష్ణాకెనాల్ జంక్షన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. వీటికి అనుగుణంగా ప్లాను రూపొందించే ప్రక్రియలో సిఆర్‌డిఏ అధికారులు ఉన్నట్లు తెలిసింది. అమరావతి, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్లు కలిస్తే 411 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవుతుంది. దీనికి 61 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న విజయవాడ, 65 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న గుంటూరు కూడా కలిపితే సుమారు 530 చదరపు కిలోమీటర్లకుపైగా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కొత్త రైల్వేలైను ప్రధాన జంక్షన్‌ను నంబూరు వద్ద పెట్టేలా ప్లాను రూపొందించినట్లు తెలిసింది. అయితే నగర విస్తీర్ణం పెరుగుదల అలా ఉంచితే దాని పేరుతో ప్రస్తుతం అమరావతి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పట్టణీకరణ చేయడం ద్వారా కొంత పన్నుల రూపంలోనూ, డెవలప్‌మెంట్ ఛార్జీల రూపంలో సిఆర్‌డిఏకూ ఆదాయం పెరుగుతుందనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది.

చంద్రబాబు పై రాళ్లదాడి కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - నందిగామ : 'బాదుడే బాదుడు' కార్యక్రమంలో భాగంగా 2022 నవంబరు నాలుగున ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో రోడ్ షో నిర్వహిస్తున్న అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై జరిగిన రాళ్ల దాడి కేసులో నందిగామకు చెందిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కన్నెకంటి సజ్జనరావు, పరిమి కిషోర్, బెజవాడ కార్తీక్, మార్తి శ్రీనివాసరావును అరెస్టు చేసి నందిగామ పోలీసు స్టేషన్‌కు తరలించారు. మీడియాతో ఎసిపి తిలక్ మాట్లాడుతూ... నవంబరు నాలుగు రాత్రి ఏడు గంటల సమయంలో చంద్రబాబు ర్యాలీ నందిగామ గాంధీబొమ్మ సెంటర్ వద్దకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు వేయడంతో ఆయన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కె.మధుసూదనరావు తీవ్రంగా గాయపడ్డారు. అప్పట్లో మధుసూదన్ రావు నందిగామ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఐపిసి 120 (బి), 147, 307, 324, 323, 332, 353 రెడ్‌విత్ 149 కింద కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుండి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని ఎసిపి తెలిపారు. నలుగురిని అరెస్టు చేయడంతో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం.

గౌతమ్ అదానీ, సాగర్‌లకు
అమెరికా సెక్ సమన్లు

న్యూయార్క్ : సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం రూ.2200 కోట్ల ముడుపులు చెల్లించారంటూ అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్ష్చేంజ్ కమిషన్ (సెక్) చేసిన అభియోగాలపై తమ వైఖరి వెల్లడించాలని కోరుతూ అదానీ గ్రూపు వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలకు అమెరికా నుండి సమన్లు అందాయి. ఈ మేరకు అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫార్మ్ నివాసానికి, సాగర్ నివాసానికి కూడా సమన్లు వెళ్లాయి. న్యూయార్క్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ద్వారా అందిన ఈ సమన్లుకు 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాల్సి వుంటుంది. ఒకవేళ సమాధానం ఇవ్వడంలో విఫలమైన పక్షంలో ఫిర్యాదులో పేర్కొన్న రిలీఫ్ కోసం మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వబడుతుందని ఆ నోటీసులు పేర్కొన్నాయి. తప్పనిసరిగా కోర్టుకు మీ సమాధానం అందాలని సమన్లు స్పష్టం చేశాయి. అమెరికా న్యాయ విభాగం కోర్టులో దాఖలు చేసిన నేర అభియోగ పత్రం కాకుండా సెక్ విడిగా గౌతమ్ అదానీ, సాగర్‌లపై అలాగే అజూర్ పవర్ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ సిరిల్ కెబనీస్‌పై కూడా కేసు నమోదు చేసింది.

అదానీని వెంటనే అరెస్టు చేయొచ్చా ?

అమెరికా కోర్టులో అవినీతి అభియోగాలను ఎదుర్కొంటున్న భారత కుబేరుడు గౌతమ్ అదానీని ఈ కేసులో తక్షణమే అరెస్టు చేసే అవకాశం వుందా? అని ప్రశ్నిస్తే లేదనే చెప్పాలి. ముందుగా అదానీని అప్పగించాలని అమెరికా ప్రాసిక్యూటర్లు భారత ప్రభుత్వాన్ని కోరాల్సిన అవసరం వుంది. రెండు దేశాల మధ్య ఖైదీల అప్పగింత ఒప్పందం అమల్లో వున్నందున ఆ నిబంధనల కింద కోరాల్సి వుంటుంది. ఆ ప్రక్రియను భారత్‌లోని న్యాయస్థానం చేపట్టాల్సి వుంటుంది. అమెరికాలో అదానీపై మోపిన నేరం భారత్‌లో కూడా నేరమా? కాదా? అనే అంశంతో సహా పలు అంశాలను ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది.

అదానీ భారత్‌లోనే వున్నారని భావిస్తున్నప్పటికీ ఎక్కడ వున్నారనే ఆచూకీ కచ్చితంగా తెలియరాలేదు. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించడానికి ఆయన అందుబాటులో కూడా లేరు. అదానీ ఈ అభియోగాలను సవాలు చేయగలరా అని ప్రశ్నిస్తే అవుననే చెప్పాలి. అమెరికా కోర్టులో ఆయన హాజరయ్యేవరకు ఆయన తరపు న్యాయవాదులు మాత్రమే వీటిని సవాలు చేయగలుగుతారు. ఉదాహరణకు అదానీపై అభియోగం మోపేందుకు అమెరికా ప్రాసిక్యూటర్లకు అధికారం లేదని చెప్పడం ద్వారా జరిగే అభిశంసన ప్రక్రియను ప్రాసిక్యూటర్లు సవాలు చేయడానికి అవకాశం వుంటుంది.

అదానీని అమెరికాకు

మిగతా 5లో

'ఉక్కు'పై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలి

అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

అభివాదం చేస్తున్న అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

ఈ నెల 29న విశాఖకు వస్తున్న ప్రధానమంత్రి మోడీ విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని విరమించుకుంటున్నట్లు, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్టు స్పష్టమైన ప్రకటన చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ పౌర గ్రంథాలయంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ 1,380 రోజులుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందంటే దానికి కారణం కార్మికుల పోరాటమేనన్నారు. వారికి కార్మిక సంఘాలు, ప్రజల నుంచి విశేష మద్దతు లభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీలు ప్రత్యక్ష ఉద్యమానికి దిగాయన్నారు. అంత తీవ్ర స్థాయిలో ఉద్యమం జరుగుతోంది కాబట్టే మోడీ ఈ రోజుకూ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మలేకపోయారని తెలిపారు. ఇది ఉద్యమ విజయమని పేర్కొన్నారు. అయితే, కేంద్రం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రలను మాత్రం ఆపలేదని, కర్మాగారాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ బిజెపికి కేంద్రంలో టిడిపి కూటమి ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకుంటేనే మోడీ దిగివస్తారన్నారు. ప్లాంట్ పరిరక్షణ కోసం చంద్రబాబు గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపామని, ఢిల్లీలో ఎంపీలందరికీ వినతిపత్రాలు ఇచ్చి ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూశామని అన్నారు. కర్మాగారానికి సొంత గనులు కేటాయించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్నది కార్మికుల, రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. టిడిపి నాయకులు విళ్లా రామ్మోహన్ కుమార్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం మొదటి నుంచీ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి చేస్తోందని, ఇప్పటికే ప్లాంట్‌కు నిధులు వచ్చేలా చూసిందని తెలిపారు. ఉక్కు పోరాటంలో తమ శ్రేణులూ పాల్గొంటాయన్నారు. జనసేన పార్టీ నాయకులు మర్రివేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాంట్ పరిరక్షణకు తమ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వర్మరాజు మాట్లాడుతూ ఉక్కు కార్మికుల పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ మోడీ విశాఖ పర్యటన నేపథ్యంలో ఈ నెల 28న ఉదయం 8 గంటల నుంచి 36 గంటలపాటు స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిరాహార దీక్ష చేపట్టనున్నామని తెలిపారు. సమావేశంలో పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, నాయకులు యు.రామస్వామి, వైసిపి నాయకులు దేవన్‌రెడ్డి, ఆర్‌పిఐ నాయకులు బి.కల్యాణరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నుంచి దేవా, ఆప్ నాయకులు శీతల్, ఎఐసిటియు నేత కె.శంకరరావు, ఎస్‌యుసిఐ నాయకులు ప్రమీల పాల్గొన్నారు.

'అనంత'లో ఘోర ప్రమాదం

- ఆటోను ఢీకొన్న ఆర్‌టిసి బస్సు
- ఎనిమిది మంది వ్యవసాయ కార్మికులు దుర్మరణం
- మృతుల్లో భార్యాభర్తలు, దళితులు, బంధువులు

అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద రోదిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్‌లో) ప్రమాదానికి కారణమైన బస్సు

ప్రజాశక్తి- గార్లదిన్నె, పుట్లూరు

అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కుటుంబ పోషణ నిమిత్తం వ్యవసాయ పనులకు వెళ్లి అనంతరం ఆటోలో ఇంటికొస్తుండగా ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో ఎనిమిది మంది వ్యవసాయ కార్మికులు మృతి చెందారు. ఆటో డ్రైవర్‌తో సహా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో భార్యాభర్తలు, దళితులు, బంధువులు ఉన్నారు. గార్లదిన్నె మండలం ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ఈ ప్రమాద ఘటన వ్యవసాయ కార్మికుల ఇంట తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రమాదం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం... పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు గార్లదిన్నె మండలం తిమ్మంపేట గ్రామంలో అరటి పిలకలకు మందు పిచికారీ చేసేందుకు సోమవారం ఉదయం ఆటోలో వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని అదే ఆటోలో స్వగ్రామం బయల్దేరారు. గార్లదిన్నె మీదుగా నార్పలకు వెళ్తుండగా తలగాచుపల్లి గ్రామం వద్ద ఆటో ఎన్‌హెచ్-44పైకి ఎక్కుతుండగా శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్‌టిసి ఢీకొంది. దీంతో, ఆటో పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలో వ్యవసాయ కార్మికులు బి.బాలపెద్దయ్య (50), డి.నాగమ్మ (45) మృతి చెందారు. ఆటో డ్రైవర్‌తో సహా 11 మంది తీవ్రంగా

మిగతా 2లో

తల్లీకొడుకు దారుణ హత్య

ప్రజాశక్తి - మండవల్లి (ఏలూరు)

తల్లీకొడుకును గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన ఘటన ఏలూరు జిల్లా మండవల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గన్నవరం గ్రామంలో భ్రమరాంబ (60) తన కుమారుడు సురేష్ (21) నివసిస్తున్నారు. సురేష్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శనివారం అర్ధరాత్రి దుండగులు ఇంట్లోకి ప్రవేశించి సురేష్, భ్రమరాంబపై కత్తులతో దాడి చేశారు. తీవ్ర గాయాలతో వారు అక్కడికక్కడే మరణించారు. సురేష్ భార్యకు విషయం తెలియడంతో హుటాహుటినా అమ్మగారి ఇంటి నుంచి ఆమె గన్నవరం వచ్చారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. డిఎస్‌పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆస్తి తగాదాలే ఈ హత్యలకు కారణమని ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. పూర్తిస్థాయిలో విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విశాఖలో అదానీ ఫ్లెక్సీని దగ్ధం చేస్తున్న సిపిఎం నాయకులు

ఆర్థిక నేరగాడు అదాని అరెస్టుకు డిమాండ్

- సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సెకి నుంచి విద్యుత్ ఒప్పందాలు చేసుకునేందుకు భారీ ముడుపులు చెల్లించిన అదానీని వెంటనే అరెస్టు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వంతో అదానీ గ్రూపు చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పలు జిల్లాల్లో నిరసనలు తెలిపారు. అదానీ ఫ్లెక్సీని దగ్ధం చేశారు. అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సిపిఎం నాయకులు నిరసన చేపట్టారు. అదాని ఫ్లెక్సీని దగ్ధం చేశారు. అల్లూరి జిల్లా పాడేరులో అవినీతి రాకాసి దిష్టిబొమ్మతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర ఆ బొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కర్నూలు సుందరయ్య సర్కిల్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి మాట్లాడుతూ... సెకీ ఒప్పందాన్ని సిపిఎం మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు అదానిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, అందుకోసం పార్లమెంటరీ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కోరారు. చిత్తూరు హైరోడ్డు సర్కిల్ నందు

మిగతా 5లో

కదిరి తహశీల్దార్ కార్యాలయంలో బట్టలు ఆరేసి నిరసన తెలుపుతున్న బాధితుడు

పాసు పుస్తకం కోసం...చాకిరేవు

ప్రజాశక్తి-కదిరి టౌన్

తన పొలానికి సంబంధించి పాసుపుస్తకం ఇవ్వాలని అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో ఓ వ్యక్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద చాకిరేవు నిర్వహించి నిరసన తెలిపారు. బాధితుడి వివరాల మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండల పరిధిలోని కాళసముద్రం గ్రామానికి చెందిన రజకుడు గంగులప్పకు అదే గ్రామంలో తాతల వారసత్వంగా 1.25 ఎకరాల భూమి ఉంది. ఇందులో 50 సెంట్లకు మాత్రమే అధికారులు పాసుపుస్తకం ఇచ్చారు. మిగతా భూమికి పాసుపుస్తకం ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోయింది. పలువురు అధికారులను కలిసి సమస్యపై వినతిపత్రాలనూ అందజేశారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో, కదిరి తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలోనే చాకిరేవు నిర్వహించి బట్టలు ఉతికి ఆరబట్టారు. విషయం తెలుసుకున్న డిటి ఈశ్వర్ ప్రసాద్ బాధితుడితో మాట్లాడారు. సర్వేయర్లను పంపి కొలతలు వేసి హద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గంగులప్ప ఆందోళన విరమించారు.

ప్రొద్దుటూరు కోర్టుకు వర్రా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైసిపి సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డిని పోలీసులు శనివారం ప్రొద్దుటూరు కోర్టులో హాజరుపరిచారు. రాష్ట్రంలోని రాజకీయ ప్రముఖులపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారనే ఫిర్యాదు నేపథ్యంలో ఆయనపై గతంలో ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పిటి వారెంట్‌పై పోలీసులు ఆయనను కడప సెంట్రల్ జైలు నుంచి తీసుకొచ్చి ప్రొద్దుటూరు కోర్టుకు హాజరుపరిచారు. విచారణ అనంతరం జడ్జి ఆదేశాల మేరకు తిరిగి కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

వైసిపి కార్యకర్తలకు నోటీసులు

ప్రజాశక్తి -పులివెందుల టౌన్ :

సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారన్న ఆరోపణలపై నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో వైసిపికి చెందిన 15 మందికి వైఎస్ఆర్ జిల్లా పులివెందుల పోలీసులు 41ఎ నోటీసులను శనివారం రాత్రి జారీ చేశారు. సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, తాడిపత్రికి చెందిన హరి ప్రసాద్ రెడ్డి, లింగాల మండలం అంబకపల్లి గ్రామం చెందిన వరకుమార్, హైదరాబాద్‌కు చెందిన మూలే నాగిరెడ్డిలతోపాటు మరో పది మందికి నోటీసులు జారీ చేసి సోమవారం విచారణకు హాజరు కావాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. వైసిపి కార్యకర్తలను సమన్వయం చేస్తున్న ఆ పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి సజ్జల భార్గవరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ బంధువు అర్జున్‌రెడ్డి, రవీంద్రారెడ్డిలపై పులివెందుల పోలీస్ స్టేషన్లో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో 41ఎ నోటీసులను పోలీసులు ఇచ్చారు.

అత్యాచార బాధితురాలి కుటుంబానికి వైసిపి రూ.10 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో జూన్ 21న కామాంధుల చేతిలో అసువులు బాసిన బాధితురాలి కుటుంబాన్ని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైసిపి అధ్యక్షులు మేరుగ నాగార్జున, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.పది లక్షల ఆర్థికసాయం అందించారు.. బాధిత కుటుంబానికి వైసిపి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అధికారులకూ ముడుపులు?

- అదానీ వ్యవహారంలో ఐఎఎస్‌ల్లో చర్చ
- సర్కారు చర్యలపై ఆసక్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో, ప్రత్యేక ప్రతినిధి

దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న అదానీ కుంభకోణంలో రాష్ట్రంలో ఉన్నతాధికారులకు కూడా ముడుపులు ముట్టాయా? ఈ విషయం ఐఎఎస్ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి)తో ఒప్పందం సమయంలో కీలకంగా వ్యవహరించిన ఒకరిద్దరు సీనియర్ అధికారులతో పాటు, ఆ తరువాత ఆ ఒప్పందాన్ని ముందుకు తీసుకుపోవడంలో కీలకంగా వ్యవహరించిన కొందరు ఉన్నతాధికారుల పేర్లు కూడా ముడుపుల అంశం లో వినపడుతున్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. సిఎం కార్యాలయంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఒక సలహాదారుని జోక్యం పై కూడా ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇంధనశాఖ మంత్రిగా వ్యవహరించి బాలినేని శ్రీనివాసరెడ్డి సెకీ ఒప్పందంతో తనకేమి ప్రమేయం లేదని, ఎక్కడా సంతకాలు కూడా చేయలేదని చెప్పినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. విద్యుత్ శాఖను చూస్తున్న ఉన్నతాధికారి ఒకరు అర్ధరాత్రిపూట ఫోన్‌చేసి. సంతకం పెట్టాలని తనను అడిగారని దానికి తాను తిరస్కరించానని ఆయన చెప్పారు. అయితే, ఈ ఒప్పందం జరిగిన తరువాత ఆ అధికారి కేంద్ర సర్వీసుకి వెళ్లిపోయారు. దీంతో ఆ ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను ఒక సీనియర్ అధికారికి అప్పగించారు. దీంతో ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల పాత్ర ఏ స్థాయిలో ఉంది, ఎంత మందికి ప్రమేయం ఉంటుందన్నది ఆసక్తి కరంగా మారింది. ఈ వ్యవహారంలో ఇద్దరు ఐఎఎస్ అధికారుల ప్రమేయం ఉందని మాజీ ఐఎఎస్ అధికారి పివి రమేష్ శనివారం సాయంత్రం ఎక్స్‌లో పోస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై విచారణకు ఆదేశిస్తే డొంక కదిలే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, చంద్రబాబునాయుడి నేతృత్వంలోని టిడిపి కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటంపై కూడా ఉన్నతాధికారుల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

స్పందించని రాష్ట్ర ప్రభుత్వం

సీనియర్ అధికారులు చెబుతున్న సమాచారం ఇప్పటికే అమెరికా కోర్టు అభియోగం మోపిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశలో చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. అవినీతి, మోసం చేయడం తదితర అంశాలమీద కేసులు నమోదు చేయడంతో పాటు, విచారణకు ఆదేశించడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. నేరుగా ఈ చర్యలు తీసుకోవడం ఇబ్బందని భావిస్తే నిజాలు నిగ్గు తేల్చేందుకు విచారణ కమిటీని ఏర్పాటు చేయవచ్చని చెబుతున్నారు. వీటన్నింటికన్నా ముందు అవినీతి మరక అంటిన ఒప్పందాన్ని రద్దు చేయాలని అంటున్నారు. ఈ తరహా చర్య ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా ఉంటుందని చెబుతున్నారు. అయితే, ఒప్పందం రద్దు చేయడం నేరుగా అదానితో పాటు కేంద్ర ప్రభుత్వంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎన్‌డిఎ కూటమిలో టిడిపి కూడా భాగస్వామిగా ఉండటం, రాష్ట్ర ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామిగా ఉండటంతో అటువంటి చర్యలకు సిద్ధపడకపోవచ్చని భావిస్తున్నారు. దీంతో రాజకీయ చర్యలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అయితే, అమెరికా కోర్టు తీవ్రమైన చర్యలకు దిగితే దీనికి భిన్నమైన పరిస్థితులు ఉంటాయి. అదే జరిగితే, అప్పటి అధికారంలో ఉన్న రాజకీయ నాయకత్వంతో పాటు, ఒకరిద్దరు అధికారులూ కఠినమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అంటున్నారు. అక్రమాలు, నియమాల ఉల్లంఘన జరుగుతోందని తెలిసి కూడా నోరుమెదపని అధికారులపైనా చర్యలుండే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉండగా ఈ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించిన టిడిపి అధికారంలోకి రాగానే నోరుమెదపకపోవడం గమనార్హం. పైగా ఈ ఏడాది సెప్టెంబర్ 19వ తేదిన అదానీ పోర్ట్స్, సెజ్‌ల ఎండి కరాన్ అదానీ రాష్ట్రప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విషయం తెలిసిందే.

జనవరి నుండి అమలులోకి ఒప్పందం

సెకీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విద్యుత్ సరఫరా కావాల్సి ఉంది. రాజస్థాన్, గుజరాత్‌లో ఉత్పత్తి అవుతున్న అదానీ విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానించే ప్రక్రియ పూర్తికాలేదు. దీంతో ఈ నెల రావాల్సిన విద్యుత్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి అందిస్తామని సెకీ డిస్కంలకు తెలిపింది.తొలిదశలో 3వేల మెగావాట్లు రావాల్సిఉండగా వెయ్యి మెగావాట్లే అందిస్తామని చెప్పింది. 2026లో 3వేలు, 2027లో 3వేల మెగావాట్ల చొప్పున సెకి విద్యుత్‌ను అందించాల్సిఉంది. ఈ అవినీతి ఒప్పందాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరం.

ఆవ భూములపై విజిలెన్స్ విచారణ

- కొనుగోలు చేసిన భూముల సర్వేకు ఆదేశం
- క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విజిలెన్స్ ఎస్‌పి

ఆవ భూములను పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎస్‌పి

ప్రజాశక్తి - కోరుకొండ

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుగుపూడి వద్ద గత వైసిపి ప్రభుత్వం కొనుగోలు చేసిన ఆవ భూముల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది. దీంతో శనివారం ఉదయం ఆవ భూములను విజిలెన్స్ ఎస్‌పి స్నేహిత పరిశీలించారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఆవ భూములను రైతుల నుంచి ప్రభుత్వం తీసుకుంది. వర్షాలు పడితే ఈ భూములలో సుమారు 10 నుంచి 20 మీటర్ల వరకూ నీరు చేరుతోందని, అటువంటి భూములలో ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే వర్షాకాలంలో పడవలు వేసుకుని తిరిగే పరిస్థితి వస్తుందని అప్పటి ప్రతిపక్షాలు పోరాటాలు చేశాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆవ భూముల పరిశీలనకు ఒక కమిటీని పంపారు. ఆవ భూముల పరిశీలనకు వచ్చిన టిడిపి నేతలను పోలీసులు అడ్డుకోగా వారు కాలినడకన వెళ్లి భూములను పరిశీలించారు. తరువాత ప్రతిపక్షాలు కలిసి అఖిలపక్షంగా ఏర్పడి సమస్యపై పోరాటం చేయడమే కాక న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఆ సమయంలో అధికార వైసిపికి చెందిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కూడా పేదల ఇళ్ల స్థలాలకు ఆవ భూములు పనికి రావని మీడియా సమావేశం పెట్టి మరీ వ్యతిరేకించారు. అదే సమయంలో అప్పటి అధికార పార్టీకి చెందిన కొంతమంది దళారులు రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు భూములు తీసుకుని అగ్రిమెంటు రాయించుకుని రెట్టింపు ధరలకు ప్రభుత్వానికి విక్రయించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి పరిహారం సొమ్ములను నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లల్లో వేయించి రైతుల వద్ద నుంచి ఆ సొమ్మును తిరిగి దళారులు తీసుకున్నారన్న ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం సిఐడి విచారణకు ఆదేశించింది. దీంతో, అధికారులు విచారణను వేగవంతం చేశారు. అందులో భాగంగా విజిలెన్స్ ఎస్‌పి స్నేహిత ఆవ భూములను పరిశీలించి వివిధ శాఖల అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వం పరిహారం చెల్లించిన 365 ఎకరాలను సర్వే చేయాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు.

28 నుంచి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

- విస్తృత ఏర్పాట్లు : టిటిడి ఇఒ

ప్రజాశక్తి - తిరుమల

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. తిరుచానూరులోని పసుపు మండపం నుంచి పుష్కరిణి, ఆలయ వీధులను టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ.. నవంబర్ 28 నుంచి డిసెంబరు ఆరు వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని తెలిపారు.

చలువపందిళ్లు, రంగోళీలు, క్యూలైన్లు, బారికేడ్లు తదితర ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కళాబృందాలతో ప్రదర్శనలు చేపట్టాలని, తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి, శిల్పారామం, తిరుచానూరులోని ఆస్థాన మండపంలో ధార్మిక, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అదానీ అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వ మౌనం సరికాదు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అదానీ అవినీతి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండటం సరైంది కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. అదానీ సంస్థ రూ.2,100 కోట్లు నాలుగు రాష్ట్రాలకు ముడుపులుగా ఇవ్వగా, అందులో ఎపికి రూ.1,750 కోట్లు ముట్టజెప్పినట్లు అమెరికా సంస్థ స్పష్టం చేసిందన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో శనివారం నిర్వహించిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వ్యవహారంలో ఉన్నదెవరో తేల్చాలన్నారు. గురజాత్‌లో ఎన్‌టిపిసి నుంచి యూనిట్ రూ.1.99 కొనుగోలు చేస్తే, అదే విద్యుత్‌ను మన రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49కు కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఈ విధంగా లక్షల కోట్ల భారాన్ని ప్రజలపై భలవంతంగా మోపుతున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అప్పటి వైసిపి నాయకులు ఈ దోపిడీలో పాలుపంచుకున్నట్లు చెప్పారు. ఇంద పెద్దయెత్తున అవినీతి జరిగినా సిఎం చంద్రబాబు పరిశీలిస్తామని చెప్పడం, అసెంబ్లీలో కనీసం అదానీ పేరును కూడా ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం విడుదల చేసిన స్వర్ణాంధ్ర భవిష్యత్ ప్రణాళిక-2047పై మేధావులు, ఆర్థికవేత్తలతో చర్చలు జరపాలని కోరారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై లేఖ

గిరిజన సంక్షేమ గురుకులాల్లోని అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను సిఆర్‌టి (కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్)గా మార్పు చేసి 2022 పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని సిఎంను రామకృష్ణ కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు లేఖ రాశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న వీరిని 2008 గెస్ట్ టీచర్స్ పేరుతో నియమించారని, 2017లో పార్ట్‌టైం టీచర్స్‌గా ఉన్న వీరిని అవుట్‌సోర్సింగ్ టీచర్స్‌గా మార్చినట్లు లేఖలో పేర్కొన్నారు.

నిధుల విడుదలలో నిర్లక్ష్యం

- రూ.1,650 కోట్లు కోల్పోయిన స్థానిక సంస్థలు
- కాగ్ నివేదికలో వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు చేపట్టేందుకు నిధులు లేక సర్పంచులు పడుతున్న ఇబ్బందులపై అనేక వార్తలు వచ్చాయి. ఇప్పుడు అదే విషయాన్ని కాగ్ నిర్ధారించింది. నిధులు ఇచ్చేందుకు అవకాశాలు ఉన్నా అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అశ్రద్ధ కారణంగా వేల కోట్లు పంచాయతీలకు చేరలేదని కాగ్ పేర్కొంది. వివిధ పద్దుల కింద స్థానిక సంస్థలకు అందాల్సిన నిధులు సుమారు రూ.1,650 కోట్లు ఆ సంస్థలకు అందలేదని తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదికలో పేర్కొంది. రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్‌ఎఫ్‌సి) నిధులు 2017-19 మధ్య కాలంలో రూ.266.47కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినా, వీటిలో స్థానిక సంస్థలకు కేవలం 12.66 కోట్ల రూపాయలు మాత్రమే పంపిణీ చేశారని తెలిపింది. మరోవైపు 2019-22 మధ్య మూడేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం ఎస్‌ఎఫ్‌సి నిధులు ఒక్క రూపాయి విడుదల చేయని విషయాన్ని కాగ్ గుర్తించింది. 2015-20 మధ్య కాలంలో 14వ ఆర్థిక సంఘం నిధులు 6,955.87 కోట్లు కేంద్రం విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.6,644.41 కోట్లు విడుదల చేశాయని తెలిపింది. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధులు 2020-22ల మధ్య కాలానికి రూ.4,762.50 కోట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేయగా, రూ.4,424 కోట్లు స్థానిక సంస్థలకు విడుదలయినట్లు పేర్కొంది. 2018-20 మధ్య కాలంలో రూ.503.66 కోట్లు నిధులను గ్రామ పంచాయతీలకు నిబంధనల ప్రకారం అందవలసి ఉన్నా అందలేదని తెలిపింది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా స్థానిక సంస్థలకు నిధుల ఎగవేత ఇదేమాదిరి కొనసాగుతుండటం గమనార్హం.

మణిపాల్‌సిగ్నా నుంచి సర్వః బీమా పథకం

న్యూఢిల్లీ : ఆరోగ్య బీమా రంగంలోని మణిపాల్‌సిగ్నా కొత్తగా 'సర్వః'ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇందులో సర్వః ప్రథం , సర్వః ఉత్తమ్, సర్వః పరమం పథకాలున్నాయని పేర్కొంది. ప్రజల ఆర్థిక ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచడానికి కస్టమైజ్డ్ ఆరోగ్య కవరేజీని అందిస్తాయని మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ సిఇఒ ప్రసూన్ సిక్దర్ పేర్కొన్నారు. ఈ ప్లాన్లతో భారత్‌లో బీమా పాలసీ కవరేజీ లేని వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

'గుజ్జు' పరిశ్రమకు గడ్డుకాలం

నిలిచిపోయిన 2.75 లక్షల టన్నుల ఎగుమతులు
యుద్ధోన్మాదం.. ఎగుమతులపై ఎఫెక్ట్..!
మామిడి రైతులపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, గాజాపై ఇజ్రాయిల్ దాడులు, కస్టమ్స్ సుంకాల విధింపుల ప్రభావం మామిడి గుజ్జు ఎగుమతులపై తీవ్రంగా ఉంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి ఇతర పల్ప్ పరిశ్రమలపై తీవ్రంగా ఉంది. ఎగుమతులు నిలిచిపోవడంతో సరుకు గోడౌన్‌లకే పరిమితమైంది. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే సీజన్‌లో మామిడిని కొనుగోలు చేసే పరిస్థితులు దాదాపుగా ఉండబోవని పరిశ్రమల యజమానులు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, రుణాలను వాయిదా వేయాలని వారు కోరుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాపు మూడు లక్షల మంది రైతులు 87,500 ఎకరాల్లో మామిడి పంట సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 47 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయి. సీజన్‌లో మూడు నెలల పాటు గుజ్జు తీసి గల్ఫ్, యూరోపియన్ దేశాలకు పరిశ్రమలు ఎగుమతులు చేస్తుంటాయి. మూడు నెలల పాటు మామిడి, జామ, సపోటా, బొప్పాయి గుజ్జు తీసే పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. జిల్లాలో పండించే తోతాపూరి రకం మామిడి 90 శాతం గుజ్జు పరిశ్రమలకు సరఫరా అవుతోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, గాజాపై ఇజ్రాయిల్ దాడులతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు నిలిచిపోవడంతో ఉమ్మడి జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీల్లో సరుకు అంతా నిలిచిపోయింది.

చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఆర్ఎంఎం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్.

ఐరోపా దేశాల్లో భారతదేశం వస్తువులపై 28 నుంచి 30 శాతం ఎగుమతి సుంకం విధించడం కూడా ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఇదే పరిస్థితి తమిళనాడు, కర్ణాటక పరిశ్రమలు కూడా ఎదుర్కొంటున్నాయి.

ఆదుకోవాలి

ప్రస్తుత పరిస్థితుల్లో గుజ్జు పరిశ్రమలు నిలబడాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమల యజమానుల సమాఖ్య కోరుతోంది. ఆరు నెలల పాటు దీర్ఘకాలిక, తాత్కాలిక రుణాల వర్కింగ్ క్యాపిటల్ లిమిట్స్ వాయిదా, ప్రస్తుత పరిస్థితిపై రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని, రాయితీలను వెంటనే విడుదల చేయాలని, కరెంట్ ఫిక్స్ ఛార్జీలు (సీజన్ లేని సందర్భాల్లో విద్యుత్ ఛార్జీలు వసూళ్ళు) నిలిపివేయాలని డిమాండ్ చేస్తోంది. నిలిచిపోయిన మామిడి సరుకును ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించాలని, ప్రముఖ దేవాలయాల అన్నప్రసాదాల్లో మామిడి ఉత్పత్తులను అందించాలని, మామిడి ఉత్పత్తులు అమ్ముకొనేందుకు వాణిజ్య కేంద్రాల్లో గదులు కేటాయించాలని పరిశ్రమల యాజమాన్యం కోరుతోంది. మామిడి ఉత్పత్తులపై జిఎస్‌టి రద్దు చేయడంతో పాటు జాతీయ స్థాయిలో మ్యాంగో బోర్డు ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాల్లో ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి

ప్రస్తుత పరిస్థితిని అధిగమించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సౌత్ జోన్ ఆల్ ఇండియా ఫుడ్ ప్రాసెసర్స్ చైర్మన్, చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమ కార్యదర్శి కట్టమంచి గోవర్ధన్ బాబి కోరారు. ప్రస్తుత పరిస్థితులో మార్పు రాకుంటే రానున్న మామిడి సీజన్‌లో గుజ్జు పరిశ్రమలు పని చేసే అవకాశం ఉండబోదని, తోతాపూరి రకం మామిడి రైతులు తీవ్ర నష్టం ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించడంతో పాటు బ్యాంకుల నుంచి తీసుకున్న ఋణాల చెల్లింపు ఆరు నెలల పాటు వాయిదా వేయాలని, ఎగుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాల్సిన అసరముందని తెలిపారు.

పత్తి నాణ్యతా ప్రమాణాలు సడలించాలి

- కేంద్ర ప్రభుత్వానికి సిఎం లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పత్తిని కొనుగోలు చేసేందుకు సిసిఐ నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలను సడలించాలని కోరుతూ సిఎం చంద్రబాబు.. కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాసినట్లు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో సంభవించిన తుపానులతో రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. పత్తి రైతులకు సంభవించిన నష్టాన్ని నివారించాలన్నారు.

తేమ శాతాన్ని 12 నుంచి 18 శాతం వరకు, వర్షాల వల్ల రంగు మారిన పత్తిని కూడా సిసిఐ తిరస్కరించకుండా రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని కొనుగోలు చేసేందుకు నిర్ణయించిన విషయంలో నాణ్యతా ప్రమాణాలు సడలించాలని కేంద్రాన్ని కోరినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9.95 లక్షల ఎకరాల్లో పత్తిసాగు చేశారని, 60 లక్షల క్వింటాళ్లు దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం 2024-25కు ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 రైతులకు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 60 జిన్నింగ్ మిల్స్‌తో పాటు 11 మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఏర్పాటు చేసిందన్నారు. సిసిఐ 11.11.2024 నుంచి పత్తి కొనుగోలు ప్రారంభించగా, పత్తి నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేదని రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయడానికి సిసిఐ తిరస్కరించిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు పత్తిని సిసిఐకి అమ్ముకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించే ఉద్దేశంతో రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి సిఎం చంద్రబాబు లేఖ రాశారని పేర్కొన్నారు.

అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా

- చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు వివేక్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు (సిఇఒ) వివేక్ యాదవ్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025లో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల, విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని మాంటిస్సోరి మహిళా డిగ్రీ కళాశాలలోని ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాలను సిఇఒ వివేక్ యాదవ్, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనాతో కలిసి శనివారం పరిశీలించారు.

కొత్తగా ఓటు నమోదుతోపాటు సవరణలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పరిశీలించారు. బిఎల్ఒ రిజిస్టర్లను పరిశీలించి సహాయ ఎలక్టోరల్ అధికారులు, సూపర్‌వైజర్లు, బిఎల్ఒలకు ఓటర్ల జాబితాకు సంబంధించిన వివిధ అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. 18-19 ఏళ్ల యువత నుంచి ఓటరు నమోదు అర్జీలు స్వీకరించారు. ఈ నెల 24, 25 తేదీల్లో పోలింగ్ స్టేషన్‌లోని ప్రత్యేక శిబిరాల్లో సిబ్బంది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలందిస్తారని, బిఎల్ఒలు వినతులను స్వీకరిస్తారని వివేక్ యాదవ్ తెలిపారు. ప్రత్యేక క్యాంపులు, యువత ఓటర్లుగా నమోదు చేసుకునే విషయాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లకు సూచనలు చేయాలని అధికారులకు సూచించారు. మార్పులు, చేర్పులు అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను డిసెంబరు 24లోగా పరిష్కరించాలన్నారు. 2025 జనవరి 6న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎంసి కమిషనరు హెచ్‌ఎం ధ్యానచంద్ర, ఆర్‌డిఒ కె చైతన్య పాల్గొన్నారు.

సిడ్కో అధికారులతో మంత్రి నారాయణ భేటీ

- రాజధాని నగరం స్వయం ప్రతిపత్తి సాధనపై చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ (సిడ్కో) అధికారులతో మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ, సిఆర్‌డిఎ అధికారులు భేటీ అయ్యారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని సిఆర్‌డిఎ కార్యాలయంలో శనివారం ఈ భేటీ జరిగింది. అమరావతికి స్వీయ సంపద సృష్టికి కేంద్ర బిందువుగా రూపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు సిడ్కో అధికారుల బృందం విజయవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా సిడ్కో ఎకనమిస్ట్ షేక్, విశ్రాంత ఎకనమిస్ట్ కళ్యాణర్కరు నవీ ముంబయిలో చేపట్టిన భూ సమీకరణ, ఆర్థిక క్రమం గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కొత్తగా ఏర్పాటయ్యే నగరానికి కావాల్సిన పనుల రూపకల్పనపై సిడ్కోలో ఏర్పాటు చేసుకున్న ఆర్థిక క్రమ శిక్షణాంక్షాలపై చర్చించారు. వీటితోపాటు సిడ్కో పరిధిలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధిపై సిడ్కో పాత్రపైనా చర్చించారు. సమాంతర రోడ్లు, రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధి, డిజిటల్ కనెక్టివిటీ అంశాలతోపాటు సిడ్కో స్థూలంగా అభివృద్ధి చేసి ఆర్థిక మోడల్ సిటీగా తయారుచేసినట్లు వివరించారు. నవీ ముంబయి బ్రాండు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్థిక కార్యకలాపాలకు దోహదం చేసే రోడ్లు, రైలుమార్గాల నిర్మాణాలు, విమానాశ్రయ అభివృద్ధి నగరాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్‌శాఖ కార్యదర్శి కన్నబాబు, సిఆర్‌డిఎ కమిషనరు కాటంనేని భాస్కర్, అదనపు కమిషనరు మల్లారపు నవీన్, డిటిసిపి విద్యుల్లత, సిడ్కో మాజీ ప్లానింగ్ అధికారి, ఎడిసి అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి సురేష్‌బాబు పాల్గొన్నారు.

'అనంత'లో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గాయపడ్డారు. వీరిని పోలీసులు అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బి.నాగమ్మ (50), డి.రామాంజనమ్మ (42), చిన్న నాగన్న (52), కొండమ్మ (48), జయరాముడు (40), ఈశ్వరయ్య (55) మరణించారు. గంగాధర, రామాంజనమ్మ, పెద్దులమ్మ, లక్ష్మీదేవి, ఆటో డ్రైవర్ నీలకంఠ చికిత్స పొందుతున్నారు.

దళిత కాలనీలో తీవ్ర విషాద ఛాయలు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వ్యవసాయ కార్మికులందరూ ఎల్లుట్ల గ్రామ దళితవాడకు చెందిన నిరుపేదలు. వీరంతా ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన వారు. బంధువులు. ఎనిమిది మంది ఒకేసారి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో దళితవాడలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల్లో చిన్ననాగన్న, బి.నాగమ్మ భార్యాభర్తలు. అనంతపురం సర్వజన ఆస్పత్రి బంధువుల రోదనలతో మిన్నంటింది. వ్యవసాయ పనులు చేసుకుంటే తప్ప, పూట గడవని వారికి ఎంతో కష్టం వచ్చిందంటూ కాలనీవాసులు కంటి తడి పెట్టారు.

ఆర్‌టిసి రీజినల్ చైర్మన్, ఎస్‌పి పరిశీలన

సంఘటనా స్థలాన్ని కడప ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురం ఎస్‌పి పి.జగదీష్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులను ఆదుకుంటామని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలందించేలా అన్ని చర్యలూ తీసుకుంటామని నాగరాజు తెలిపారు.

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం, 3 ఎకరాల సాగు భూమి ఇవ్వాలి : ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు డిమాండ్

చనిపోయిన వారి ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల పరిహారం, మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని పరామర్శించారు.

రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ముఖ్యమంత్రి

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలి పనులకు వెళ్తొస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ దిగ్భ్రాంతి

ఈ ప్రమాదం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

కళ్లముందే కూల్చివేతలు

- గుంటూరులో పేదల ఇళ్లను నేలమట్టం చేసిన అధికారులు
- బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం డిమాండ్

పొక్లెయినర్‌తో ఇళ్లు కూల్చివేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - తాడికొండ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామంలో పేదల ఇళ్లను అధికారులు కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునే భారీగా పోలీసులు మోహరించారు. ఇళ్ల తొలగింపు పనులు చేపట్టారు. కళ్లముందే ఇళ్లను అధికారులు కూల్చి వేస్తుంటే బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. తాము సొమ్ము చెల్లించి స్థలం కొనుక్కున్నామని, అధికారులు వచ్చి ఆక్రమిత స్థలం అంటూ తమ ఇళ్లను కూల్చివేశారని వాపోయారు. వైసిపి ప్రభుత్వంలో లాం గ్రామంలోని జగనన్న కాలనీ ద్వారా 98 మందికి సెంటు స్థలం మంజూరు చేసింది. స్థానిక వైసిపి నాయకులు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి, 47 ప్లాట్లుగా విభజించారు. ఒక్కో ప్లాట్‌ను రూ.లక్షన్నర నుండి రూ.రెండు లక్షల వరకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. స్థలాలను కొంత మంది పేదలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వ స్థలాలు అక్రమణలకు గురుతున్నాయని లాం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు షేక్ సుభాని హైకోర్టును ఆశ్రయించారు. ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు 25 ఇళ్లను కూల్చివేశారు. అయితే, టిడిపి నాయకులకు చెందిన ఇళ్లను కూల్చకుండా తమ ఇళ్లనే కూల్చడం ఎంతవరకు న్యాయమని బాధితులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై తహశీల్దార్ నాసరయ్య మాట్లాడుతూ కొండ పోరంబోకు స్థలాలను ఆక్రమించి కొందరు నివాసముంటున్నారని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పారు.

నిర్వాసితులకు సిపిఎం పరామర్శ

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఆదుకోవాలని డిమాండ్

లాం గ్రామ పరిధిలోని కొండ పోరంబోకు స్థలంలో పేదలు నిర్మించుకున్న ఇళ్లను అడ్డగోలుగా కూల్చివేయడం అన్యాయమని సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు కంచుమాటి అజయ్‌కుమార్ తెలిపారు. ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులను స్థానిక నాయకులు చింతల భాస్కరరావు, జోజిలతో కలిసి ఆయన పరామర్శించారు. ప్రభుత్వం మారిన తర్వాత అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడం దారుణమన్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే ఇళ్లు కూల్చి వేశారని తెలిపారు. ఎన్నికల ముందు పేదలకు గత ప్రభుత్వం కంటే ఎక్కువ స్థలం కేటాయించి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక బాధితులకు నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లను నేలమట్టం చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని, వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పాణ్యం సిఐపై చర్యలు

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రీన్‌కో కంపెనీకి వత్తాసు పలుకుతూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న రైతులను బెదిరిస్తున్న పాణ్యం సిఐపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. దీనిపై శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి ప్రకటన విడుదల చేశారు. పిన్నాపురం గ్రామంలో బలవంతంగా భూములు లాక్కుంటున్నారని, ఇవ్వనన్న రైతులను స్టేషన్లకు పిలిపించి బెదిరింపులకు దిగుతున్నారని వారు తెలిపారు. పోలీసు అధికారిగా ఉంటూ గ్రీన్‌కో తరపున రైతులను బెదిరించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై నంద్యాల జిల్లా ఎస్‌పికి వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు.

ఎహెచ్ఎ పోస్టులు భర్తీ చేయాలి

- మంత్రి అచ్చెన్నాయుడుకు డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పశుసంవర్ధకశాఖలోని యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఎఎహ్ఎ) పోస్టులను భర్తీ చేయాలని, రైతు భరోసా కేంద్రాల్లో తీసుకొచ్చిన క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఆ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడును సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న విజయవాడలో శనివారం కలిసి వినతిపత్రం అందించారు. పశుసంవర్ధక శాఖలో ఐదు వేల పోస్టులు ఖాళీగా ఉంటే, గత ప్రభుత్వం కేవలం 1,896 పోస్టులను భర్తీ చేసిందని, దీనివల్ల నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని తెలిపారు. 80 వేలమంది నిరుద్యోగులు ఈ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. వారి ఆవేదనను అర్థం చేసుకొని త్వరగా కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.

గంజాయితో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జర్జంగి సమీపంలో గంజాయి తరలిస్తున్న ఐదుగురు యువకులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి పది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు క్రైం ఎడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాసరావు తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని ప్రదీప్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి శ్రీకాకుళం జిల్లాలోని కోటబొమ్మాళి, పోలాకి, నరసన్నపేట, టెక్కలి పరిసర ప్రాంతాల్లో గ్రానైట్, పాలిష్ తదితర పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు, యువకులకు విక్రయిస్తున్నామని నిందితులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఏనుగు మృతి

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు (తిరుపతి జిల్లా)

విద్యుదాఘాతంతో ఏనుగు మృతి చెందిన ఘటన తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలంలో శనివారం చోటు చేసుకుంది. అటవీ అధికారుల సమాచారం మేరకు... భాకరాపేట పంచాయతీ దేపట్లవారిపల్లి గ్రామానికి చెందిన రైతు శివారెడ్డి తన మామిడి తోటను దున్నేందుకు శనివారం ఉదయం ట్రాక్టర్ తీసుకుని వెళ్లగా ఆయనకు మృతి చెందిన ఏనుగు కనిపించడంతో అటవీ అధికారులకు సమాచారమిచ్చారు. వారు వచ్చి ఏనుగును పరిశీలించారు. ఏనుగు కాలుకు విద్యుత్ తీగ తగులుకుని ఉండడంతో షాక్‌కు గురై మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

సదస్సులో మాట్లాడుతున్న వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బొల్లినేని కీర్తి

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

- కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల 6వ జాతీయ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గుణాత్మకమైన, మెరుగైన సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని ఆర్.సీతాలక్ష్మీనగర్ (మురళి గార్డెన్స్)లో కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల 6వ జాతీయ సదస్సు (సిసిజిఇడబ్ల్యూ) ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సదస్సులో వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బొల్లినేని కీర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమయపాలన, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, విపత్కర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి, వృత్తిపరమైన ఒత్తిళ్లను ఎదుర్కోవడంలో మెళకువలు అనే అంశాలపై ఆమె మహిళా ఉద్యోగులకు వివరించారు. మూడు దశాబ్దాల క్రితం ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని, నిరంతరం విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం కారణంగా మహిళలకు విశ్రాంతి లభించడంలేదని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతోపాటు సంతానం బాధ్యత కూడా మహిళలపై ఉండటంతో ఒత్తిళ్లు ఎదుర్కొనే సందర్భాల్లో ఆందోళన పడకుండా ఉండాలన్నారు. కొన్ని నిమిషాలపాటు ప్రశాంతమైన వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గించవచ్చని తెలిపారు. పనిచేస్తున్న కార్యాలయాల్లో ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు చట్టపరంగా మహిళలకు ఉన్న హక్కులను నిర్భీతిగా వినియోగించుకోవాలని సూచించారు. సమయపాలన విషయంలో ఎవరికి వారు కొన్ని నియమాలను ఏర్పరచుకొని తమ సంతానం విషయంలో ఎటువంటి పొరపాట్లు జరిగేందుకు అవకాశం లేకుండా చూసుకోవాలని సూచించారు. పిల్లలను సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడం మహిళలకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. సిసిజిఇడబ్ల్యు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కన్వీనర్ సుశీలారాణి మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకోసారి మహిళా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మారిన సమాజ పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల రక్షణకు సదస్సులో చర్చించినట్లు తెలిపారు. దేశంలోని 26 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మహిళా ఉద్యోగ సంఘాల నాయకులు 170 మందికిపైగా హాజరైనట్లు చెప్పారు.

కేరళ రాష్ట్రం నుంచి ప్రమీల, కర్ణాటక నుంచి మంగళ్ భగత్, తెలంగాణ నుంచి చెంచులక్ష్మి, సిసిజిఇడబ్ల్యు ఎపి, తెలంగాణ విభాగం కార్యదర్శి ఎ.అజీజ్, ఆహ్వాన కమిటీ కన్వీనర్ ఎం.సుభాకరరావు, కె.పున్నారెడ్డి, వర్కింగ్ చైర్మన్ బి.శ్రీధర్ బాబు తదితరులతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవలు ప్రశంసనీయం

- గవర్నర్ అబ్దుల్ నజీర్

బాబా సమాధిని దర్శించుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, పక్కన రాష్ట్ర మంత్రులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మానవాళికి పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా అందించిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తినీయమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. పుట్టపర్తిలో శనివారం నిర్వహించిన శ్రీ సత్యసాయి 99వ జయంత్యోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సాయికుల్వంత్ హాల్‌లో బాబా మహాసమాధిని గవర్నర్ దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అన్ని మతాల విశ్వాసాలను పరిగణలోకి తీసుకుని మతసామరస్యాన్ని సత్యసాయి కోరుకున్నారని తెలిపారు. ప్రేమదారు ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాయిసేవా సంస్థలు 10 లక్షలు మొక్కలు నాటడం, 4400 పాఠశాలల్లో 38 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారం, రాగి మాల్ట్, 1600 గ్రామాల తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.550 కోట్లతో తాగునీటి పథకాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సత్యసాయి మిత్ర సోలార్ ప్రాజెక్టు ద్వారా 6100 కెడబ్ల్యు విద్యుత్ అందించడానికి సత్యసాయి సేవా సంస్థలు ముందుకు రావడం అదర్శనీయమన్నారు. 2025లో జరగనున్న బాబా శత జయంతి వేడుకలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్‌జె.రత్నాకర్, హిందూపురం ఎంపి బికె.పార్థసారథి, పుట్టపర్తి, మడకశిర ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్.రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, ట్రస్టు ప్రతినిధులు నాగానంద, మినీస్ పాండే, పలు రాష్ట్రాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి జయమంగళ రాజీనామా

- వైసిపికి కూడా...

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వైసిపికి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా రాజీనామాలు చేస్తున్నారు. తాజాగా ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన జయమంగళ వెంకటరమణ తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మండలి చైర్మన్‌కు పంపించారు.

2009 నుంచి 2014 మధ్య టిడిపి నుంచి కైకలూరు ఎమ్మెల్యేగా జయమంగళ పనిచేశారు. 2014 ఎన్నికల్లో పొత్తులో భాగంగా కైకలూరు సీటు బిజెపికి వెళ్లింది. టిడిపి అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు అప్పట్లో హామీ ఇచ్చారు. 2019లో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. 2023లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో వైసిపి వ్యూహాత్మకంగా టిడిపి నుంచి జయమంగళను పార్టీలోకి తీసుకుని ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. 2024 జరిగిన ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం తర్వాత వైసిపికి ఆయన దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ పదవికి, వైసిపికి రాజీనామా చేశారు.

కరుగుతున్న విదేశీ మారక నిల్వలు

- నాలుగు నెలల కనిష్టానికి పతనం

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. వరుసగా ఏడో వారంలోనూ క్షీణించి.. నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. అమెరికా డాలర్‌కు డిమాండ్ పెరగడం.. రూపాయి విలువ పడిపోవడంతో మారకం నిల్వలపై ఒత్తిడి పెరిగింది. ట్రంప్ ఎన్నిక తర్వాత ఇటీవల పడిపోతున్న రూపాయి విలువ కట్టడికి ఆర్‌బిఐ వద్ద ఉన్న డాలర్లను విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నవంబర్ 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 17.8 బిలియన్ డాలర్లు తరిగి పోయి 657.89 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గడిచిన ఆరు వారాల్లో మొత్తంగా 30 బిలియన్ డాలర్ల మారకం నిల్వలు తగ్గాయి. సెప్టెంబర్‌లో ఆల్‌టైం రికార్డ్ 704.89 బిలియన్లుగా ఉన్న ఫారెక్స్ రిజర్వుల నుంచి 47 బిలియన్లు కరిగిపోయాయి. అమెరికా ఎన్నికల ఫలితాల తర్వాత అమెరికా డాలర్లకు డిమాండ్ పెరగడం, బాండ్లపై రాబడి పెరిగిందని.. ఇతర కరెన్సీల విలువ తగ్గిందని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఇండియా ఎకనమిస్ట్ గౌర సేన్ గుప్తా పేర్కొన్నారు.

గడిచిన వారంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ స్థాయిలో 84.41కు పడిపోయింది. శుక్రవారం ఇంట్రాడేలో 84.50 కనిష్ట స్థాయిని తాకి తుదకు 84.50 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం... ముఖ్యంగా విదేశీ సంస్థాగత మదుపర్లు తమ ఈక్విటీలను తరలించుకుపోవడమూ రూపాయి విలువపై ఒత్తిడిని పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ క్రమంగా పడిపోతున్న నేపథ్యంలో ఆర్‌బిఐ తన వద్ద ఉన్న డాలర్లను భారీగా విక్రయిస్తోంది. దీంతో రూపీ విలువకు స్థిరత్వాన్ని అందించాలని భావించింది. సెప్టెంబర్ చివరి నుంచి నెల రోజుల్లోనే 26 బిలియన్ డాలర్ల రిజర్వులను విక్రయించింది. భారత కరెన్సీలో ఈ విలువ దాదాపు రూ.2.20 లక్షల కోట్లు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత డాలర్ క్రమంగా బలపడుతోంది. ఇతర కరెన్సీలపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సెంట్రల్ బ్యాంకులు తమ స్థానిక కరెన్సీల మారకపు రేటు ప్రభావితం కాకుండా తాత్కాలిక రక్షణ కోసం డాలర్లను విక్రయిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

రూ.26,533 కోట్ల ఎఫ్‌పిఐలు వెనక్కి

ముంబయి : భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్‌పిఐ) తమ పెట్టుబడులను భారీగా తరలించుకుపోయారు. ప్రస్తుత నవంబర్‌లో ఇప్పటి వరకు ఏకంగా రూ.26,533 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నికరంగా రూ.19,940 కోట్ల ఈక్విటీలను విక్రయించారు. ఒక్క అక్టోబర్ నెలలో రూ.94,017 కోట్లను మార్కెట్ నుంచి బయటకు తీసుకున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అక్టోబర్ ప్రారంభం నుంచి ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. చైనా తీసుకున్న ఉద్దీపన చర్యల కారణంగా తమ అమ్మకాలను కొనసాగించారు. దీనికి తోడు కార్పొరేట్ ఫలితాలు నిరాశాజనకంగా ఉండటంతో క్రమంగా తమ పెట్టుబడులను తగ్గించుకుంటున్నారు. శుక్రవారం ఒక్క సెషన్‌లోనే రూ.1,278.37 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. కాగా.. దేశీయ ఇన్స్‌ట్యూషనల్ ఇన్వెస్టర్లు (డిఐఐ) నికరంగా రూ.1,722.15 కోట్ల ఈక్విటీలను కొనుగోళ్లు చేశారు.

ఎలన్‌మస్క్‌కు ట్రంప్ దన్ను

- టెస్లా షేర్లు 40 శాతం వృద్ధి

వాషింగ్టన్ : అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంతో మస్క్ సంపద రాకెట్‌లా దూసుకెళ్తోంది. ఎన్నికల రోజు నుంచి టెస్లా స్టాక్ 40 శాతం పెరిగింది. శుక్రవారం ఒక్క సెషన్‌లోనే 3.8 శాతం లాభపడింది. దీంతో మస్క్ సంపద 320 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటేసింది. ప్రస్తుతం ఆయన 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. ట్రంప్ తన కార్యవర్గంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా మస్క్, వివేక్ రామస్వామిలను నియమించారు. దీంతో మస్క్ షేర్లు దూసుకుపోతున్నాయి.

జెఫ్ బెజోస్‌పై ఆరోపణలు

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌పై ఎలన్ మస్క్ పలు ఆరోపణలు చేశారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోతారని జెబోస్ ఊహించారని.. దాంతో టెస్లా, స్పేస్‌ఎక్స్ షేర్లు విక్రయించాలని ఆయన ప్రజలకు సూచించారన్నారు. కాగా.. మస్క్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి నిజాం లేదని బ్లూ ఆరిజన్ చైర్మన్ బెజోస్ పేర్కొన్నారు.

ఐబిసి, 2016 క్రింద విక్రయ నోటీసు

సాయి భాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
సిఐఎన్ – **U27100TG2007PLC056809**
లిక్విడేటర్స్ చిరునామా : 6-3-249/6, "అల్కజర్ ప్లాజా అండ్ టవర్స్", రోడ్డు నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్–500 034, ఇ మెయిల్ :**cirp.sbil@gmail.com**

మెసెర్స్.సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) బేరింగ్ సిఐఎన్ – **U27100TG2007PLC056809** క్రింది ఆస్తులు మరియు అసెట్స్ లిక్విడేటర్ ద్వారా విక్రయం కొరకు లిక్విడేషన్ ఎస్టేట్ ఏర్పడిన భాగం. లిక్విడేటర్ ద్వారా ఇ వేలం "ఏది ఉందో అది", "ఉన్నది ఉన్నట్లుగా", "ఎక్కడ ఉందో అక్కడే" ప్రాతిపదికన విక్రయం జరుగుతుంది. ఇక్కడ క్రింది పేర్కొన్న టేబుల్‌లో వివరాలు ఇవ్వబడ్డాయి. ఆప్షన్ ఎ లేదా ఆప్షన్ బి
వేలం తేది మరియు సమయం : 20.12.2024 శుక్రవారం, ఉ.11.00 గం. నుండి మ.01.00 గం. మరియు లేదా 04.01.2025 శనివారం ఉ.11.00 గం. నుండి మ.01.00 గం. మరియు లేదా 19.01.2025 ఆదివారం ఉ.11.00 గం. నుండి మ.01.00 గం.

వివరణ	రిజర్వు ధర (సిఆర్)	ఇఎమ్‌డి (తిరిగి చెల్లించదగినది)	బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం (సిఆర్)
ఆప్షన్ ఎ			
ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32ఎ మరియు 33(1)తో చదువుతూ రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన కంపెనీ విక్రయం. (గౌరవనీయమైన గౌరవనీయ ట్రిబ్యునల్ ముందు ప్రయోజనకరమైన ప్రయోజనాలతో సహా)	Rs. 5.00	Rs. 0.50	Rs. 0.05
ఆప్షన్ బి			
ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 యొక్క రెగ్యులేషన్ 32ఎ మరియు 33(1) తో చదువుతూ రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత వ్యాపారాన్ని గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికగా విక్రయించడం. (గౌరవనీయ ట్రిబ్యునల్ ముందు ఫలితం నుండి ఉత్పన్నమయ్యే ప్రయోజనకరమైన ఆసక్తితో సహా విచారణ పెండింగ్‌లో ఉంది)	Rs. 5.00	Rs. 0.50	Rs. 0.05

1. ఇ- ఆక్షన్ ప్లాట్‌ఫారమ్ **https://nesl.co.in/** (ఒక్కొక్కరికి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) ద్వారా దిగువసంతకందారు ఇ వేలం నిర్వహిస్తారు.
2. ఇ-వేలం ద్వారా ఆస్తుల విక్రయం **"ఎక్కడ ఉంది" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఆధారం ఉంది"** పై మాత్రమే నిర్వహించబడుతుంది.
3. డిడి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా "సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) పంజాబ్ నేషనల్ బ్యాంక్, గాంధీనగర్ శాఖ, సి.ఎ.నం.: 5266102100000762, ఐఎఫ్ఎస్‌సి : **PUNB0526610** ఖాతాకు చెల్లించబడుతుంది.
4. బిడ్ సూచించిన ఫార్మాట్‌లో మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించబడుతుంది. బిడ్ ఫారమ్‌ను వెబ్‌సైట్ **https://nesl.co.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
5. ఇఎమ్‌డి సమర్పణ మరియు టెండర్ డాక్యుమెంట్‌కు చివరి తేది మరియు సమయం : **18.12.2024, సా.05.00 గం. లేదా 02.01.2025 లేదా 17.01.2025**
6. మొదటి వేలం ఎంపిక ఎ కోసం నిర్వహించబడుతుంది, ఆప్షన్ ఎ కోసం బిడ్డర్లు లేకుంటే, ఎంపిక బి కోసం బిడ్‌లు అనుమతించబడతాయి ఎంపిక ఎ కోసం వేలం విజయవంతమైతే, ఎంపిక బి వేలం రద్దు చేయబడుతుంది.
7. చివరి 5 నిమిషాల్లో ఏదైనా ఆఫర్ వస్తే, వేలం స్వయంచాలకంగా మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
8. కార్పొరేట్ రుణగ్రహీత విక్రయించబడకపోతే, **02.01.25 మరియు 17.01.25 తేదీలలో 11:00 గం. నుండి 01:00 గం.** మధ్య ఈ వేలం తీసుకోబడుతుంది. పొడిగించిన విక్రయ వ్యవధి కొరకు ఇఎమ్‌డి మరియు టెండర్ పత్రాలను ఆమోదించడానికి చివరి రోజు వేలం తేదీకి 2 రోజుల ముందు ఉంటుంది.
9. ఇఎమ్‌డి డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో సహాయం కావాలనుకునే ఉద్దేశించిన బిడ్డర్ శ్రీ. అరవేంతన్ ఎస్ ఇ, ఫోన్ నంబర్. 93846 76709, ఇ మెయిల్: **araventhanse@nesl.co.in** లేదా గుంజన్ నరులా, ఫోన్ నంబర్. 8178446956, ఇ మెయిల్: **gunjann@nesl.co.in** ని సంప్రదించవచ్చు.
10. విఫలమైన బిడ్డర్ల ఇఎమ్‌డి మొత్తం తిరిగి చెల్లించబడుతుంది.
11. ఆన్‌లైన్ వేలం ముగిసిన తర్వాత అత్యధిక ఆఫర్‌ను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ లిక్విడేటర్ ఆమోదానికి లోబడి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు మరియు అటువంటి డిమాండ్ ఉన్న తొంభై రోజులలోపు బ్యాలెన్స్ సేల్ పరిశీలనను అందించడానికి ఆహ్వానించబడతారు. ముప్పై రోజుల తర్వాత చేసిన చెల్లింపులపై 12 % వడ్డీని ఆకర్షిస్తారు. కోడ్ మరియు అక్కడ వర్తించే నియమాలు మరియు నిబంధనల ప్రకారం ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తిరస్కరించే హక్కు లిక్విడేటర్‌కు ఉంది.
12. విక్రయం మరియు లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ అయిన తర్వాత, కొనుగోలుదారు వెంటనే ఇఎమ్‌డితో సహా అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి మరియు 75% బ్యాలెన్స్ సేల్ పరిగణన లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన 90 రోజులలోపు చెల్లించబడుతుంది. కొనుగోలుదారు సకాలంలో మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, లిక్విడేటర్ ఇప్పటివరకు డిపాజిట్ చేసిన మొత్తాలను జప్తు చేసే హక్కును కలిగి ఉంటాడు.
13. ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://nesl.co.in/ oronwww.saibhaskarironslimited.in** లో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని చూడండి లేదా **cirp.sbil** వద్ద లిక్విడేటర్‌కు ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు. **cirp.sbil@gmail.com** నం. 9959223615.
14. ఇ-వేలం వివరాల కొరకు మరియు పాల్గొనడం, శ్రీ.అరవేంతన్ ఎస్ ఇ, ఫోన్ నంబర్ 93846 76709, ఇ మెయిల్: **araventhanse@nesl.co.in** లేదా గుంజన్ నరులా, ఫోన్ నంబర్ 8178446956, ఇ మెయిల్: **gunjann@nesl.co.in**
15. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించారు.
16. ఇ వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు ఉంది.
17. వేలం నోటీసులో ఏదైనా అనుబంధం/ స్పష్టీకరణలు మరియు సవరణలు లేదా ఈ ఇ-వేలం నోటీసుకు సంబంధించిన ప్రక్రియ పత్రం కార్పొరేట్ రుణగ్రహీత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది (ఏ బహిరంగ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా మరేదైనా మోడ్ చేయబడదు.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 21.11.2024

డా.కొండపల్లి వెంకట శ్రీనివాస్
రిజి.నం. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
ఇ మెయిల్ : cirp.sbil@gmail.com

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన 6వ సారి

శ్రీ ఎం. హరనాధ బాబు, బ్యాంక్రప్ట్ విషయంలో

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ ఎం. హరనాధ బాబు విషయంలో ఐబిసి, 2016లోని సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) 227/123/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 ద్వారా జారీచేసిన ఉత్తర్వు)

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ ఎం. హరనాధ బాబు (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులను ఇ-వేలం ప్లాట్‌ఫామ్: https://bankeauctions.com ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డేటార్స్) రెగ్యులేషన్స్, 2019 లోని రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 లోని పార్ట్ ఏ యొక్క నియమాలలో విక్రయించుటకు ప్రతిపాదించబడినది.
బిడ్డింగ్ అనునది ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, https://bankeauctions.com ద్వారా నిర్వహించబడును.

క్ర.సం.	ప్రత్యేకతలు	వివరాలు
1	ధరావత్తుతోపాటుగా బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	16-12-2024 up to 5.00 p.m.
2	సైటు తనిఖీచేయు / సైటు దర్శించు తేది	24-11-2024 to 16-12-2024 between 10.00 a.m. to 5.00 p.m.
3	ఇ-వేలం తేది	18-12-2024 from 11.00 AM to 3.00 PM (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడగింపులతో)
4	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా & ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్స్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు :

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (రూ.)	బిడ్ పెంపుదల విలువ (రూ.)
ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు నివాస బిల్డింగ్, సర్వే నెం.164 & 164/1, డోర్ నెం.5-356, అసెస్ట్ నెం.2330, అల్లూరి సీతారామ రాజు స్ట్రీట్, ఎలక్షన్ డివిజన్ నెం.46, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. విస్తీర్ణం 216.80 చ.గ.లు	66,06,000	6,00,000	1,00,000

గమనికలు :
1) ఎలాంటి వారంటీలు మరియు నష్టపరిహారం అందించకుండానే విక్రయం నిర్వహించబడుతోంది. 2) అమ్మకం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే' ప్రాతిపదికన మరియు "రికోర్స్ రికోర్స్" ఆధారంగా నిర్వహించబడుతుంది. 3) మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో పై ఆస్తుల అసలు పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీలో ఉన్నాయి. 4) బ్యాంక్రప్ట్ ఆస్తులు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నియమ & నిబంధనల గురించి పూర్తి మరియు వివరణాత్మక సమాచారం "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో అందుబాటులో ఉన్నాయి. విక్రయ ప్రకటన తప్పనిసరిగా https://www. bankeauctions.com (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్)లో అందుబాటులోఉన్న "ఇ- వేలం ప్రక్రియ సమాచార పత్రం"తో పాటు చదవాలి లేదా శ్రీ.ధరణి కృష్ణ, 9948182222, మెయిల్: telangana@c1india.com లేదా ఇమెయిల్: irppgchadalavada@gmail.com లో సంప్రదించండి. 5) ఆసక్తిగల బిడ్డరుదారులు తప్పనిసరిగా "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో సూచించిన విధంగా సంబంధిత నియమ & నిబంధనలను తప్పనిసరిగా చదివి, అంగీకరించిన తర్వాత పాల్గొనాలి. 6) ఈ ఆహ్వానం కాబోయే బిడ్డరుదారులు ఆహ్వానించడానికి ఉద్దేశించబడిందని మరియు విక్రయాన్ని అమలు చేయడానికి బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్టసీ పక్షాన ఎలాంటి బిడ్డింగ్ బాధ్యతలను సృష్టించదని స్పష్టం చేయబడింది. బ్యాంక్రప్టసీ ట్రస్టీకి ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఇ-వేలాన్ని వాయిదా వేయడానికి /మార్పుచేయడానికి /రద్దు చేయడానికి లేదా ఏ దశలోనూ ఎటువంటి కారణం చూపకుండా వేలం నుండి ఏదైనా ఆస్తులను ఉపసంహ రించుకోవడానికి సంపూర్ణ హక్కు ఉంది. 7) ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు దాని క్రింద రూపొందించిన నిబంధనలకు లోబడి ఉంటుంది. 8) ఏవైనా స్పష్టీకరణల విషయంలో, దయచేసి దిగువ సంతకందారు వారిని సంప్రదించండి.

మలిగి మధుసూదన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది : 24-11-2024
ప్రదేశం : హైదరాబాద్
Regd. No.: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427

ఆస్తుల అమ్మకపు ప్రకటన (6వ దఫా)

శ్రీ సిహెచ్. ఎడ్డయ్య, బ్యాంక్రప్ట్ విషయంలో

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిహెచ్. ఎడ్డయ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) నం. 225/121/హెచ్‌డిబి/2023 లో, గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేయబడిన ఆదేశం)

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **శ్రీమతి సిహెచ్. ఎడ్డయ్య (బ్యాంక్రప్టసీ)** ఆస్తులను ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటర్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్-ఎ నియమాలలోని-వేలం ప్లాట్‌ఫారం https://bankeauctions.com ద్వారా విక్రయించు ప్రతిపాదన.
బిడ్డింగ్ అనునది ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా https://bankeauctions.com వద్ద చేపట్టబడుతుంది.

క్ర.సం.	ప్రత్యేకతలు	వివరాలు
1	ధరావత్తుతోపాటుగా బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	16-12-2024 up to 5.00 p.m.
2	సైటు తనిఖీచేయు / సైటు దర్శించు తేది	24-11-2024 to 16-12-2024 between 10.00 a.m. to 5.00 p.m.
3	ఇ-వేలం తేది	18.12.2024 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 3.00 గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
4	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా & ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్పొరేషన్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. ఇ-మెయిల్: irppgchadalavada @gmail.com, మొబైల్ నం: 9848271555.

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు :

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (రూ.)	బిడ్ పెంపుదల విలువ (రూ.)
మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర వద్ద ఎక.4.95సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి.	2,24,30,925	22,43,000	2,00,000

గమనిక : 1. అమ్మకం ను ఏవేని వ్యారంటీస్ & ఇండెమినిటీస్ ఆఫర్‌చేయకుండానే నిర్వహించబడుతుంది. **2.** అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది. **3.** మెసర్స్ చాడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వారి ఆదీనంలో ఉన్నవి. **4.** ఈ నోటీసుకు హెచ్చరిక ఏమనగా, సుదనగుంట నారాయణ రావు మరియు మహ్మద్ సాహుల్ హమీద్ తో పాటు మరియు చాడలవాడ ఎడ్డయ్య మధ్య ఒరిజినల్ సూట్ నం.183 ఆఫ్ 2017 లో 8వ అదనపు జిల్లా జడ్జి, ఒంగోలు వారు గుర్తించని సోర్సెస్ ద్వారా సమకూర్చిన పత్రాల ప్రకారం, ఆస్తి పై 11 ఏప్రిల్ 2018 నాటి డిగ్రీ ఆదేశంను మంజూరుచేశారు. **5.** బ్యాంక్రప్ట్, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ & అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క సాధరణ నియమాలు & షరతులుకు సంబంధించిన వివరణాత్మక సమాచారం "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో అందుబాటులో ఉంటాయి. అమ్మకపు ప్రకటనను తప్పనిసరిగా "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"తోపాటు చదవవలెను, ఏదైతే https://bankeauctions.com వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద లభించును లేదా సంప్రదించండి శ్రీ ధరణి కృష్ణ, 9948182222, మెయిల్: telangana@c1india.com, ఇమెయిల్ irppgchadalavada@gmail.com కు ఇమెయిల్ చేయండి. **6.** ఆసక్తిగల బిడ్డరుదారులు "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో సిఫారసుచేసినట్లుతోసహా సంబంధిత నియమాలు & షరతులను తప్పనిసరిగా చదువుట మరియు అంగీకరించుట తరువాతనే పాల్గొవలెను. **7.** ఇది క్లెయించేసినది ఏమనగా, ఈ ఆహ్వానం అనునది ఆసక్తిగల బిడ్డరుదారులు ఆహ్వానంగా భావించగలరు మరియు కాని ఇది అమ్మకంనకుగాను బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్టసీ యొక్క భాగం పై ఏ రకమైన కట్టుబాటు బాధ్యతను ఇవ్వదు. బ్యాంక్రప్టసీ ట్రస్టీ దాని కొరకు ఏదేని కారణం చూపకనే ఏదేని ఆఫర్‌ను లేదా అన్నింటినీ ఆమోదించు లేదా తిరస్కరించు లేదా వేలం ప్రక్రియ నుండి ఇ-వేలంను ఏ సమయమునైనా నిలిపివేయు/ వాయిదావేయు/రద్దుచేయుటకు ఖచ్చితమైన అధికారాలు కలిగియుంటుంది. **8.** అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు దాని క్రింద రూపొందించిన రెగ్యులేషన్స్ యొక్క నియమాల ప్రాతిపదికన ఉంటుంది. **9.** ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూదన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది : 24-11-2024
ప్రదేశం : హైదరాబాద్
Regd. No.: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427

ఆస్తుల అమ్మకపు ప్రకటన (6వ దఫా)
సిహెచ్. వర లక్ష్మి, బ్యాంక్రప్టసీ విషయంలో

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిహెచ్. వర లక్ష్మి విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 121 క్రింద సిపి(ఐబి) నం. 111/121/హెచ్‌డిబి/2023 లో, గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేయబడిన ఆదేశం)

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **శ్రీమతి సిహెచ్. వర లక్ష్మి (బ్యాంక్రప్టసీ)** ఆస్తులను ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటర్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్-ఎ నియమాలలోని-వేలం ప్లాట్‌ఫారం **https://bankeauctions.com**.ద్వారా విక్రయించు ప్రతిపాదన.
బిడ్డింగ్ అనునది ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **https://bankeauctions.com** వద్ద చేపట్టబడుతుంది.

క్రసం.	ప్రత్యేకతలు	వివరాలు
1	ధరావత్తుతోపాటు బిడ్ పత్రాలు సమర్పించుట కొరకు చివరి తేది.	16-12-2024 up to 5.00 p.m.
2	సైట్ పరిశీలన/సైట్ దర్శించు తేది	24-11-2024 to 16-12-2024 between 10.00 a.m. to 5.00 p.m.
3	ఇ-వేలం తేది	18.12.2024 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 3.00గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
4	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా& ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్పొరేషన్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ- 500034. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com మొబైల్‌నం:9848271555.

ఇ-వేలం క్రింది ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ (రూ)
మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర వద్ద ఎక.4.05సెంట్ల విస్తీర్ణంలోని ఆనంద్ విహార్ వెంచర్ లో సర్వే నం.16 (ఎక.1.54సెంట్లు), 17 (ఎక.1.43సెంట్లు), 18 (ఎక.1.08సెంట్లు) వద్ద వ్యవసాయ భూమి.	1,83,52,575	18,35,000	2,00,000

గమనిక: 1. అమ్మకం ను ఏవేని వ్యారంటీస్& ఇండెమినిటీస్ ఆఫర్‌చేయకుండానే నిర్వహించబడుతుంది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.
3. మెసర్స్ చాడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వారి ఆదీనంలో ఉన్నవి.
4. ఈ నోటీసుకు హెచ్చరిక ఏమనగా, సుదనగుంట నారాయణ రావు మరియు మహ్మద్ సాహుల్ హమీద్ తో పాటు మరియు చాడలవాడ వర లక్ష్మి మధ్య ఒరిజినల్ సూట్ నం.184 ఆఫ్ 2017 లో 8వ అదనపు జిల్లా జడ్జి, ఒంగోలు వారు గుర్తించని సోర్సెస్ ద్వారా సమకూర్చిన పత్రాల ప్రకారం, ఆస్తి పై 11 ఏప్రిల్ 2018 నాటి డిగ్రీ ఆదేశంను మంజూరుచేశారు.
5. బ్యాంక్రప్ట్, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ & అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క సాధరణ నియమాలు& షరతులుకు సంబంధించిన వివరణాత్మక సమాచారం "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో అందుబాటులో ఉంటాయి. అమ్మకపు ప్రకటనను తప్పనిసరిగా "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"తోపాటు చదవవలెను, ఏదైతే **https://www.bankeauctions.com**. వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద లభించును లేదా సంప్రదించండి శ్రీ ధరణి కృష్ణ, 9948182222, మెయిల్:**telangana@c1india.com**, ఇమెయిల్ **irppgchadalavada@gmail.com**.కు ఇమెయిల్ చేయండి.
6. ఆసక్తిగల బిడ్డరుదారులు "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో సిఫారసుచేసినట్లుతోసహా సంబంధిత నియమాలు& షరతులను తప్పనిసరిగా చదువుట మరియు అంగీకరించుట తరువాతనే పాల్గొవలెను.
7. ఇది క్లెయించేసినది ఏమనగా, ఈ ఆహ్వానం అనునది ఆసక్తిగల బిడ్డరుదారులు ఆహ్వానంగా భావించగలరు మరియు కాని ఇది అమ్మకంనకుగాను బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్టసీ యొక్క భాగం పై ఏ రకమైన కట్టుబాటు బాధ్యతను ఇవ్వదు. బ్యాంక్రప్టసీ ట్రస్టీ దాని కొరకు ఏదేని కారణం చూపకనే ఏదేని ఆఫర్‌ను లేదా అన్నింటినీ ఆమోదించు లేదా తిరస్కరించు లేదా వేలం ప్రక్రియ నుండి ఇ-వేలంను ఏ సమయమునైనా నిలిపివేయు/ వాయిదావేయు/రద్దుచేయుటకు ఖచ్చితమైన అధికారాలు కలిగియుంటుంది.
8. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు దాని క్రింద రూపొందించిన రెగ్యులేషన్స్ యొక్క నియమాల ప్రాతిపదికన ఉంటుంది.
9. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూధన రెడ్డి
బ్రాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 24.11.2024
ప్రదేశం: హైదరాబాద్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427

సంపాదకీయం

మంచు కురిసే వేళ !

రుతువులు కావ్యానికి కథావస్తువు. వివిధ రుతువుల్లో ప్రజాజీవితంలో సూక్ష్మమైన భేదాలు ఎలా వాటిల్లుతాయి, ఆచార వ్యవహారాలు ఎలా వుంటాయన్న విషయాలతో కూడి వుంటుంది. రుతువర్ణన అనగానే కాళిదాసు రుతుసంహారం వెంటనే స్ఫురిస్తుంది. కాళిదాసు, విశ్వనాథ 'రుతుసంహారం' పేరుతో ప్రకృతిని వర్ణిస్తే... శేషేంద్రశర్మ 'రుతుఘోష' మరో ప్రత్యేకతను సంతరించుకుంది. చలి మొదలయ్యే రుతువు హేమంతం. ఈ రుతువులో మంచు కురుస్తుంది. మార్గశిర, పుష్య మాసములు... అంటే, ఆంగ్ల నెలల ప్రకారం నవంబర్ నుండి జనవరి మధ్యలో వుండే కాలం. మాఘ, పాల్గుణ మాసములు శిశిర రుతువు. జనవరి నుంచి మార్చి మధ్యలో వచ్చే ఈ రుతువులో చలి అధికంగా వుంటుంది. వణికించే చలిని, కురిసే మంచును, కనువిందు చేసే ఉషోదయాన్ని నాటి కాళిదాసు నుంచి నేటి కవుల వరకు అక్షర రూపం ఇస్తూనే వున్నారు. కళాకారులు కేన్వాస్‌లపై రంగులు అద్దుతూనే వున్నారు. 'కప్పుకునేందుకు వెచ్చని దుస్తులు/ కాచుకొనేందుకు నిప్పుల కుంపటి/ శీతగాలి చొరబడని ఇంటిగదులు/ వేడెక్కించే జవరాంద్ర పయోధరాలు' అంటూ 'రుతుసంహారం'లో వర్ణిస్తే... 'చలి పులివోలె దారుల పచారులు చేయుచు నుండ ఊరికా/ వల పెను మట్టి కింద నెలవంకయె దీపముగా పరున్న పే/ దల పసిపాప లెవ్వరికి తప్పు దలంచిరి కాలమే హలా/ హలమయి పోయి ఆ శిశువులాకలితో చలితో నశింపగన్'... అంటూ రుతువుల సామాజిక ప్రభావాన్ని శేషేంద్రశర్మ వర్ణించారు తన 'ఋతు ఘోష'లో.

'కమ్ముకొన్న దట్టమైన మంచు కారణంగా/ సూర్యుడు ఉదయించిన సంగతి/ పక్షుల కిలకిలరావాల ద్వారా మాత్రమే తెలుస్తోంది' అంటాడో కవి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటున్నది. అటు కాలుష్యం... ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై... మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ... కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది.

చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం... అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా... ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

మహనీయుల మాట

ఒక దేశ భవిష్యత్తును
అంచనా వేయాలంటే
అక్కడి విద్యా విధానాలను
పరిశీలించి చూస్తే చాలు.

- పి.బి. షెల్లీ,
ఆంగ్ల రచయిత.

Percy B Shelley

అవినీతి అదానీ-అండగా ప్రధాని



తెలకపల్లి రవి

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయుల ప్రభ వెలిగిపోతుందనీ, విశ్వగురుగా అవతరించిందనీ సుప్రభాత గీతాలతో మేల్కొంటున్నాం. అవినీతిని, నల్లధనాన్ని తరిమి కొట్టడమే లక్ష్యంగా మోడీజీ మహత్తర విజయాలు సాధించారనీ కీర్తిస్తున్నారు. అసలు అవినీతిపై ఇంతగా సమరం చేస్తున్నాను గనకే తనను ప్రత్యర్థులు వేటాడుతున్నారనీ ఆయన స్వయంగా ప్రజ్ఞలు పలకడమూ ఆలకించాం. తీరా ఇప్పుడు అంతర్జాతీయంగా ఆయన ఆప్తుడైన అదానీ (గౌతమ్) అవినీతి భాగోతం అమెరికాలో బయటపడినా ఆయన పరివారం పెదవి మెదపని, చిటికెన వేలు కదల్చని వైనం. ఇందుకు విస్తుపోతే అది వారి తప్పే గానీ మోడీ, అదానీల తప్పు ఎంత మాత్రం కాదు. ఎందుకంటే తమ ప్రాధాన్యతలూ పద్ధతులూ వారెప్పుడూ దాచిపెట్టుకోలేదు. ఆరోపణలూ అవమానాలు, విమర్శలూ ఖాతరు చేసిందీ లేదు. ఆ మాటకొస్తే ఒక ఆటవిడుపుతో మళ్లీ అధ్యక్ష భవనంలో ప్రవేశించనున్న డోనాల్డ్ ట్రంప్ హౌడీ మోడీకి అమెరికాలో ఈ ఉదంతం బయటపడటం పెద్ద సవాలే కాదు. ఇప్పటికే చూడండి-అదానీ గ్రూపు అక్రమాలపై ఎలాంటి కథనాలు, విషయాలు వచ్చినా భారత్ అమెరికా సంబంధాలు (అంటే మోడీతో అనుబంధాలు) సుస్థిరంగానే వుంటాయని వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరీన్ జీన్ పియర్ ప్రకటించేశారు. ఈ సంక్షోభం సమసిపోతుందని తాము నమ్ముతున్నామని ఆమె ఆశాభావం వెలిబుచ్చారు. ఇక ఇటు వైపున చూస్తే ఈ ఆరోపణలకు కేంద్ర బిందువుగా వున్న సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) డైరెక్టర్ ఆర్.సి గుప్తా మాట్లాడుతూ ఈ కుంభకోణంలో తమ సంస్థ పేరు ఎక్కడా రాలేదు గనక తాము స్పందించాల్సిందేమీ లేదని తేల్చేశారు.

వైసిపి బుకాయింపు

ఈ సందర్భంగా తన హయాంలో 1750 కోట్ల రూపాయల ముడుపులు తీసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు తాము సెకీతో ఒప్పందం చేసుకున్నాము తప్ప అసలు తమకు, అదానీకి ఎలాంటి ఒప్పందమే లేదు పొమ్మంటున్నారు. జగన్‌కూ ఆయన పార్టీకీ ప్రధాన శత్రువుగా ఎ.పి ప్రస్తుత ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడు కూడా అందివచ్చిన అవకాశంగా దీన్ని ఉపయోగించుకుని అవసరమైన తీవ్ర చర్యలు ప్రారంభించకపోగా మరింత సమాచారం సేకరించి స్పందిస్తామంటున్నారు. అదైనా జగన్ గురించి తప్ప మోడీ, అదానీల పేరే ఎత్తడానికి నిరాకరిస్తున్నారు. దీనిపై సుదీర్ఘ సంచలనాత్మక కథనాలు ప్రచురించిన మీడియా సంస్థలు కూడా మోడీ అనుబంధాన్ని చల్లగా దాటేశాయి. అసలు మహారాష్ట్ర ఎన్నికల ముందు ఈ కుంభకోణం వస్తే భిన్నంగా వుండేదని చాలామంది అంటున్నారు గానీ అలా రాకపోవడం కూడా యాదృచ్ఛికం కాదు. గతంలో అదానీ కంపెనీలపై పరిశోధనాత్మక కథనాలు ఇచ్చిన పలువురు విలేకరులు, పత్రికలు, సైట్లు కూడా ఎన్ని సవాళ్లనెదుర్కొన్నదీ మర్చిపోలేము. ఇప్పుడు కూడా ఎన్‌డిటివి వంటి పలు మీడియా వేదికలు తాము అదానీ గ్రూపునకు సంబంధించిన సంస్థలమని కింద గమనిక తగిలించి మరీ అనుకూల వార్తలు ప్రచురించాయి. అదేమీ లేకుండానే రిపబ్లిక్ టీవీ వంటివి అదానీ పక్షం వహించాయి.



> కేంద్రంలో పాలక పార్టీగా వున్న బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ఈ కుంభకోణంలో బయటికొచ్చిన అయిదు రాష్ట్రాలు-ఎ.పి, తమిళనాడు, ఒరిస్సా, చత్తీస్‌గఢ్, కాశ్మీర్ బిజెపి యేతర పార్టీల ఏలుబడిలో వున్నాయి గనక తమకు సంబంధమే లేదు పొమ్మంటున్నారు. మరి మీవి కానప్పుడు మరింత దూకుడుగా దర్యాప్తు జరిపించవచ్చు కదా. తెల్లవారి లేస్తే ఈడీ, సిబిఐ అంటూ హడావుడి చేసేవారు కన్నంలో దొంగలా దొరికిన అదానీ గ్రూపు అవినీతిని ఎందుకు విస్మరిస్తున్నట్టు?

అడ్డగోలు సమర్థనలు

కేంద్రంలో పాలక పార్టీగా వున్న బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ఈ కుంభకోణంలో బయటికొచ్చిన అయిదు రాష్ట్రాలు-ఎ.పి, తమిళనాడు, ఒరిస్సా, చత్తీస్‌గఢ్, కాశ్మీర్ బిజెపి యేతర పార్టీల ఏలుబడిలో వున్నాయి గనక తమకు సంబంధమే లేదు పొమ్మంటున్నారు. మరి మీవి కానప్పుడు మరింత దూకుడుగా దర్యాప్తు జరిపించవచ్చు కదా. తెల్లవారి లేస్తే ఈడీ, సిబిఐ అంటూ హడావుడి చేసేవారు కన్నంలో దొంగలా దొరికిన అదానీ గ్రూపు అవినీతిని ఎందుకు విస్మరిస్తున్నట్టు? అదానీ గ్రూపు షేర్ల మాయాజాలం చేసినట్టు ఎన్నికల ముందు హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. దానిపై విచారణ జరిపించాలని ఎంతగా కోరినా పార్లమెంటు స్తంభించిపోయినా మోడీ సర్కారులో చలనం రాలేదు. సుప్రీం కోర్టు కూడా సెబీకి అప్పగించి వారి నివేదికతో సరిపెట్టింది. సెబీ చైర్మన్‌గా వున్న మాధబి పురి బుచ్ భర్తకు అదానీ కంపెనీలతో సంబంధాలున్నాయనీ, ఈ విషయాలు తెలిసినా తగు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వస్తే చాలా ఆలస్యంగా రాజీనామా చేయించారు. కానీ ఇప్పటికీ పూర్తి విచారణ జరిపి అన్నీ బయటపెట్టింది లేదు. ఈ లోగా అన్నీ సర్దుబాటు చేసుకున్న అదానీ కంపెనీ వ్యాపారాలు, వాటాల అమ్మకం మళ్లీ ఊపందుకున్నట్టు కథనాలు వచ్చాయంటే అంతా ఏలినవారి చలవే! తెలుగు రాష్ట్రాలలో కూడా ఈమధ్య కాలంలో అదానీ, ఆయన ప్రతినిధులు పర్యటించి పలు చర్చలు జరిపి కొత్తగా ఒప్పందాలు చేసుకున్నారు. వాటి గురించి పాలకులు గొప్పగా చెప్పుకున్నారు కూడా. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ స్థాపించేందుకు ఆయన రూ.100 కోట్ల విరాళం ఇవ్వడం, తాను అదానీ జేబు లోంచి డబ్బు రాబట్టగలిగానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పగా చెప్పుకోవడం చూశాం. ఎ.పి మంత్రి లోకేశ్ కూడా విశాఖలో డేటా సెంటర్‌కు అదానీ ముందుకు రావడం ఉద్యోగాల కల్పనకు బాట వేస్తుందన్నారు. అంటే అదానీ ప్రభ కొనసాగుతూనే వున్నదని ఈ ఉదాహరణలన్నీ చెబుతాయి. ఇలాంటి నేపథ్యంలో అమెరికా న్యాయ విభాగం నుంచి ఈ లంచాల కథ రావడం సంచలనం అయినా, అది తమ ప్రత్యర్థులను ఇబ్బందిలో పెట్టేదైనా అంతకన్నా ఎక్కువగా తమ కూటమికే సవాలు గనక కావాలని కాలయాపన చేయడం ఊహించదగిందే. దీనిపై 'ప్రింట్' ఒక వ్యాసం ప్రచురిస్తూ చంద్రబాబు నాయుడుకు ఇది చాలా ఇబ్బందికరమైన అంశంగా పరిణమించిందని వ్యాఖ్యానించింది. జగన్ కూడా సగం ఎన్‌డిఎ సన్నిహితుడు కావడం, మూల విరాట్టులైన అదానీ, మోడీల చుట్టూ ఈ కథ తిరగడం వల్ల ఏం చేస్తే ఏమవుతుందోనని తటపటాయించవలసిన స్థితిని వివరించింది.

సెకీ ముసుగులో బుకీలు

ఇంతకూ అసలు కథలోకి వెళితే మామూలు మనుషుల ఊహకు కూడా అందని మలుపులతో నిండి వుంది. పునర్వినియోగ ఇంధనాలు (రెన్యూవబుల్) పెంచాలనే ఆలోచన ఇప్పటిది కాదు. పవన, సౌర, బయో విద్యుత్తు ప్రాజెక్టులు కూడా వున్నాయి. అయితే వాటిని ప్రోత్సహించేందుకు సెకీని ఏర్పాటు చేశామని చెప్పినా అదానీకి రాచబాట అయ్యింది. సౌర విద్యుత్ అమ్మకం కోసం సెకీ ముందు ఒప్పందాలు చేసుకుంది. ఇవే లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్‌వోఎ)). దాంతో అమ్మకానికి సిద్ధమని వీరు బయలుదేరినా ఆ రేట్ల మోతకు ఎవరూ ముందుకు రాలేదు. రాష్ట్రాల ప్రభుత్వాలు వెనుకాడాయి. అప్పుడు ముందుకొచ్చింది ఎ.పి ప్రభుత్వం (మరి నాలుగు ప్రభుత్వాలు కూడా). అధిక రేట్లకు డిస్కమ్‌లతో సెకీకి పవర్ సేల్స్ అగ్రిమెంట్స్ (పిఎస్ఎ) చేయించింది. తర్వాత అదానీ అజూర్ కంపెనీలు సెకీతో అధిక రేట్లకే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు (పిపిఎ)లు చేసుకున్నాయి. సెకీతో ఒప్పందాలు అంటున్నా నిజానికి దాని ద్వారా పిఎస్ఎలు, పిపిఎలను కలగలిపి వేల కోట్లు పిండుకోవడం ఇక్కడ పథకం. అదానీ పవర్ కార్పొరేషన్ ఆ క్రమంలోనే సౌర విద్యుత్ పథకాలు చేజిక్కించుకుంది. అంతకు ముందు పిఎస్ఎలు పొందినా లంచాలు ఇవ్వలేక చతికిలబడిన అజూర్ పవర్ కంపెనీని కూడా తనతో కలుపుకుంది. 2000 కోట్లు ముడుపులు ఇవ్వడం లేదా ఇస్తానని ఆఫర్ చేయడం ఇందుకోసమే. నెంబర్1 తో సహా ఎ.పి ఉన్నతాధికారులకు ఇచ్చినట్టు ఇందులో పేర్కొన్నా పేర్లు ఇవ్వలేదు. నెంబర్1 ముఖ్యమంత్రి మాత్రమే గనక 2019-2024 మధ్య వున్నది ఆయనే గనక ఆ సమయంలోనే ఈ ముడుపుల ముచ్చట జరిగివుందనేది ఇక్కడ అంచనా. వైసీపీతో సహా మిగిలిన నాలుగు రాష్ట్రాల ప్రతినిధులైన డిఎంకె, బిజెడి నాయకులు తాము సెకీతో ఒప్పందం చేసుకున్నాము గనక ఈ ఆరోపణలతో సంబంధమే లేదని వాదిస్తున్నారు. కాశ్మీర్‌లో అప్పుడు రాష్ట్రపతి (గవర్నర్) పాలన నడుస్తున్నది.

అయితే అదానీ ఎనర్జీ, అజూర్ ఈ రెండు కంపెనీలు అమెరికాలో నమోదై వున్నాయి. ఆ దేశ చట్టాల ప్రకారం అక్కడ వ్యాపారం చేసే కార్పొరేట్ కంపెనీలు మరో దేశంలో లంచాలు ఇచ్చినా శిక్షార్హమే. ఈ ప్రకారం అమెరికాలో 300 కోట్ల డాలర్ల నిధులు సేకరించిన అదానీ గ్రూపు తాను వ్యాపారం పెంచుకోవడానికి రూ. 2000 కోట్లు లంచంగా ఇచ్చాననేది దాచిపెట్టడం నేరం. న్యాయశాఖ అక్కడ నేరుగా కేసులు నమోదు చేయొచ్చు. తర్వాత అవి రెండు దశల్లో విచారణకు వెళతాయి. ఈ కేసు ఆ విధంగా వచ్చిందే. లంచాల నోట్సు కూడా విడుదల చేశారు గాని అందులో పేర్లు దాచిపెట్టారు. ఈ వ్యవహారంలో భాగస్వాములైన సాగర్ అదానీ వంటి వారి ఫోన్ మెసేజ్‌ల నుంచి పూర్తి వివరాలు సేకరించారు. వీటిపై విచారణ దశలో ఒక పద్ధతి ప్రకారమైతే ఆ శాఖనే వారి వివరణ తీసుకుని మందలింపు లేదా జరిమానా, శిక్షణా చర్యలు, అరెస్టు వంటివి చేయొచ్చు. కొన్నిసార్లు కోర్టుల వరకూ వెళ్లొచ్చు కూడా. ఇప్పుడు నిర్దిష్టంగా ఏమి జరుగుతుందనేది చెప్పలేకున్నా వైట్‌హౌస్ భరోసా ఇస్తున్నది గనక ఎలాగో ముగించవచ్చు. దేశంలో అవినీతి జరిగితే మీరు అమెరికాలో విడుదల చేయడం మా సార్వభౌమత్వానికి భంగకరమని మాజీ విదేశాంగ కార్యదర్శి కన్వల్ సిబాల్ ఆగ్రహం వెలిబుచ్చడం గమనించదగింది.

> తప్పు చేసిన వాళ్ల పేర్లు బయట పెట్టకుండా కప్పిపుచ్చడమంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి అవకాశం ఇవ్వడమే. తద్వారా మన ప్రయోజనాలు బలిపెట్టి తమ స్వార్థం సాగించుకోవడం జరగొచ్చు. కనుకనే దీన్ని ఇంతటితో వదలిపెట్టడం ప్రమాదకరం. సమగ్రమైన దర్యాప్తు జరిపి దోషులను శిక్షించడంతో పాటు వ్యవస్థలో లొసుగులు చక్కదిద్దడం అవసరం. ఎ.పి వరకూ చూస్తే అదానీలతో ఒప్పందాలను రద్దు చేసుకోవడం, అవినీతి ఎలా జరిగిందో తెలుసుకోవడం కీలకం. వారికి కట్టబెట్టిన వేల ఎకరాలు, రేవులు, విమానాశ్రయ కాంట్రాక్టులు ఉపసంహరించాలి. సాంకేతిక వివరాలు, సాక్ష్యాధారాలు లేవనే పేరుతో కళ్ల ముందు కనిపించే ఈ భాగోతాలను కూడా కప్పిపుచ్చడం దారుణం.

చిన్న దేశాలు చెప్పే పాఠం

గతంలో అదానీ గ్రూపు అక్రమంగా రుణాలు సేకరించిందనీ, షేర్ల మాయాజాలం చేసిందనీ ఆరోపణలు వచ్చినపుడు కూడా ఇలాంటి వాదనలతోనూ సాంకేతిక సమర్థనలతోనూ సరిపెట్టారు. ఇప్పుడు ఈ వాదనలన్నీ కూడా అటే నడుస్తున్నట్టు కనిపిస్తుంది. దానివల్ల కూడా దేశానికి నష్టమే. ఎందుకంటే తప్పు చేసిన వాళ్ల పేర్లు బయట పెట్టకుండా కప్పిపుచ్చడమంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి అవకాశం ఇవ్వడమే. తద్వారా మన ప్రయోజనాలు బలిపెట్టి తమ స్వార్థం సాగించుకోవడం జరగొచ్చు. కనుకనే దీన్ని ఇంతటితో వదలిపెట్టడం ప్రమాదకరం. సమగ్రమైన దర్యాప్తు జరిపి దోషులను శిక్షించడంతో పాటు వ్యవస్థలో లొసుగులు చక్కదిద్దడం అవసరం. ఎ.పి వరకూ చూస్తే అదానీలతో ఒప్పందాలను రద్దు చేసుకోవడం, అవినీతి ఎలా జరిగిందో తెలుసుకోవడం కీలకం. వారికి కట్టబెట్టిన వేల ఎకరాలు, రేవులు, విమానాశ్రయ కాంట్రాక్టులు ఉపసంహరించాలి. సాంకేతిక వివరాలు, సాక్ష్యాధారాలు లేవనే పేరుతో కళ్ల ముందు కనిపించే ఈ భాగోతాలను కూడా కప్పిపుచ్చడం దారుణం. శ్రీలంక, కెనడా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ వంటి దేశాల ప్రభుత్వాలు అదానీ ఒప్పందాలు రద్దు చేయడం, తనిఖీ చేయడం చూస్తున్నాంగానీ స్వదేశంలో మాత్రం ఆయన అక్రమాలు నల్లేరు మీద బండిలా నడిచిపోతున్నాయి. అయితే మోడీ సర్కారు కూడా ఎల్లకాలం అవినీతి కొండచిలువలను కాపాడలేదనేది స్పష్టం.

జనవాక్యం

వారికి డిఎస్సీలో వెయిటేజీ

ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్షలో నేటికి పది సంవత్సరాలు పైగా విధులు నిర్వహిస్తున్న సిఆర్‌ఎంటి, ఎంఐఎస్, సిఆర్టీలకు ఈ మెగా డిఎస్సీలో వెయిటేజి మార్కులు ఇవ్వాలన్న డిమాండు ఇప్పటిది కాదు. 2019 డిఎస్సీలో ఐఈఆర్టీ కాంట్రాక్ట్ టీచర్లకి వేయిటేజి ఇచ్చారు. కానీ ఉన్నత విద్యార్హతలతో బిఈడీలు వున్న సిఆర్‌ఎంటి, ఎంఐఎస్, సిఆర్టీలకు వెయిటేజి ఇవ్వలేదు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారికి న్యాయం చేయాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు.

'తుప్పు' కేసులు

చోరీ అయిన వాహనాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు స్వాధీనం చేసుకుంటుంటారు. ఇలా స్వాధీనం చేసుకున్న వాహనాలు, పలు కేసుల్లో, వివాదాల్లో పట్టుబడిన వాహనాలు ఏళ్ళ తరబడి పోలీస్ స్టేషన్ల దగ్గర పడి వుంటున్నాయి. కేసులు పరిష్కారం కాక తుప్పుపట్టి పోతున్నాయి. చోరీ అయిన వాహనాలను వాటి యజమానులకు తక్షణం అప్పజెప్పాలి. అలాగే వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల కేసుల సత్వర పరిష్కారానికి పోలీసులు చొరవ చూపాలి. వాహన యజమానులు రాకపోయినా, సహకరించకపోయినా నిబంధనల మేరకు వాటిని వేలం వేయాలి. అంతేగాని...అవి తుప్పుపట్టి పోతే ఎవరికీ ఉపయోగం లేదు కదా!

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

మోదానీ - లంచం



ఉషాకిరణ్

"ఏవండీ నానిగాడికి 12 వేల రూపాయలు కావాలంట'! భోజనం వడ్డిస్తూ అన్నది లక్ష్మి.

ఆనందంగా భోజనం చేస్తున్న ప్రకాష్‌కి పొలమారింది. నీళ్ల కోసం సైగ చేశాడు. భార్య అందించిన నీళ్లు తాగి కొంచెంసేపు స్థిమిత పడ్డాడు!

"పన్నెండు వేలు కావాలని భోజనం టైములో చెబుతావా ఆ..య్!" అని కసురుకోబోయాడు ప్రకాష్, కానీ మళ్లీ పొలమారింది. ఈ సారి మోతాదు ఎక్కువైంది. భర్త అడగకుండానే నీళ్లు తాపి, గుండెల మీద చేత్తో రాసింది. అప్పుడు కుదుటపడ్డాడు.

"మీ కొడుకు ఏదైనా కావాలంటే, భోజనం టైములోనే చెప్పమన్నారు కదా'! అన్నది లక్ష్మి చిరుకోపంతో.

"చాల్చాలే! ఏడోతరగతి చదువుతున్న బుడ్డ వెధవకి పన్నెండు వేలు ఎందుకు? ఆ ఫీజు, ఈ ఫీజులంటూ ఇప్పటికీ ఆ ప్రయివేటు స్కూలుకి మూడు లక్షల రూపాయలు నా రెక్కల కష్టం ధారబోశాను కదే! ఇంకా ఎక్కడి నుండి తెచ్చేది? అయినా అంత డబ్బు ఎందుకు? ఎక్స్‌కర్షన్‌కు ఏమైనా పోతున్నారా? నీవు కూడా దాచిపెట్టిన డబ్బులు దోచిపెట్టకు"! అన్నాడు ప్రకాష్ కరాఖండిగా!

"అబ్బా! అసలు మీ సుపుత్రుడు పన్నెండు వేలు ఎందుకడిగాడో తెలుసా?" అన్నది లక్ష్మి.

"నీవు చెప్పందే నాకెలా తెలుస్తుంది?" అంటూ లేచాడు ప్రకాష్.

"మార్కులు ఎక్కువగా రావాలని..." నసిగిందామె.

"ఆ... మార్కులు ఎక్కువగా రావాలని..." అంటూ రెట్టించాడు.

"క్వశ్చన్ పేపర్ లీక్ చేయడానికి ఎవడికో లంచం ఇస్తాడంట"! అన్నది లక్ష్మి.

ఈసారి కళ్లు తిరిగి కింద పడబోయి భార్య ఆసరాతో నిలదొక్కుకున్నాడు.

"ఏం మాట్లాడుతున్నావే?" అన్నాడు ప్రకాష్ అయోమయంగా.

"లంచం ఇవ్వటానికి పన్నెండు వేల రూపాయలు అడిగాడు. మీ నాన్న దగ్గర అన్ని డబ్బులు లేవు! అన్నాను. అప్పు తెచ్చి ఇవ్వమన్నాడు." అన్నది లక్ష్మి.

"అంత మాటన్నాడా. ఎక్కడ వాడు?" అన్నాడు ప్రకాష్ కోపంగా.

ఇంతలో నానిగాడు వచ్చాడు.

కొడుకును చూడగానే ప్రకాష్‌కి కోపం కట్టలు తెంచుకున్నది. ఒక్క ఉదుటన వెళ్లి కొడుకు చొక్కా కాలర్ పట్టుకున్నాడు.

"చంపేస్తాను వెధవా? క్వశ్చన్ పేపర్ కోసం లంచం ఇస్తావా?" అంటూ కొట్టబోయాడు, లక్ష్మి వెళ్లి కొడుకును విడిపించింది!

"చదువుకుని మార్కులు సంపాదించుకోవాలి గాని లంచమిచ్చి క్వశ్చన్ పేపర్ లీక్ చేయించుకోవటం ఏమిట్రా? అసలు ఇదెక్కడి ఆలోచన? ఎవరిని చూసి నేర్చుకున్నావురా?" అన్నాడు ఆగ్రహంతో ప్రకాష్.

"అదానీని చూసి నేర్చుకున్నాను!" అన్నాడు నానిగాడు కాలర్ సరిచేసుకుంటూ.

భార్యాభర్తలు ఇద్దరూ షాక్ తిన్నారు!

"ఏం మాట్లాడుతున్నావ్‌రా? నరాలు కట్ అయిపోయినయి!" అన్నాడు ప్రకాష్, అదేదో సినిమాలో హాస్య నటుడిలా.

"అవును! కరెంటు అమ్మటానికి రెండు వేల కోట్ల రూపాయలు ఆఫీసర్లకి అదానీ లంచం ఇచ్చాడని, టీవీల్లో, పేపర్లలో, మా స్కూలు వాట్సప్ గ్రూపులో కూడా వచ్చింది! నాకు మార్కులు తక్కువ వస్తున్నాయని ఎప్పుడూ నువ్ తిడుతుంటావు కదా డాడీ!" అన్నాడు నానిగాడు.

"ఏంట్రా నీవు మాట్లాడేది! నీకు, అదానీకి సంబంధం ఏమిటీ?" అన్నది లక్ష్మి కోపంగా.

"మమ్మీ...అదానీలు, అంబానీలు ఎంతో గొప్పవారనీ, వారిని చూసి నేర్చుకోవాలనీ డాడీ ఎప్పుడూ చెబుతుండేవాడు నీకు గుర్తుందా?" అడిగాడు నానిగాడు.

"వేలెడంత లేవు! వెధవా! అదానీ, అంబానీలు ఎక్కడా? నీవెక్కడా? నీకూ వాళ్లకూ ఏమైనా సంబంధం ఉందా?" అంటూ మళ్లీ నానిగాడిని కొట్టబోయాడు.

"డాడీ...నీవు చెప్పిందే ఫాలో అవుతున్నాను! నా మీద చేయి వేస్తే బాగుండదు!" అన్నాడు నానిగాడు తల్లి వెనక దాక్కుని.

"అంతా నీ వల్లే!" లక్ష్మి మీద గయ్‌మన్నాడు ప్రకాష్.

"డాడీ! ఇందాకే చెప్పాను కదా! నీవు చెప్పిందే ఫాలో అవుతున్నానని, అయినా మమ్మీని ఎందుకు తిడతావు? నాకు భగత్ సింగ్, నేతాజీ, రంతిదేవుడు, సత్యహరిశ్చంద్రుడు లాంటి వాళ్ల కథలను మమ్మీ చెబుతుంటే, అలాంటి పాత చింతకాయ కథలు ఎందుకు చెబుతున్నావని తిట్టావు గుర్తుందా?" అడిగాడు నానిగాడు.

"అయితే ఏంటి?" అన్నాడు ప్రకాష్.

"భగత్‌సింగ్ లాంటి వాళ్ల కథలు వినటం మానేసి, నీవు చేప్పే ధీరూబాయ్ అంబానీ, ముఖేష్ అంబానీ, గౌతం అదానీ లాంటి వాళ్లవి విన్నాను. నాలాంటి వాళ్లు అంబానీ, అదానీలను చూసి నేర్చుకోవాలని, వాళ్ల లాగా తయారు కావాలని నీవు చెప్పావు. అంతే కాదు, మోడీ తాత, అంబానీ, అదానీలతో ఉన్న ఫొటోలు కూడా చూపించావు! వారు ఈ దేశ ప్రజల కోసం ఎంతో సంపద సృష్టిస్తున్నారని మోడీ తాత కూడా అన్నారు. అందుకే నేను కూడా సంపద సృష్టించాలని, అందుకోసం ముందుగా ఎక్కువ మార్కులు సంపాదించాలని అనుకున్నాను. అందుకే అదానీ ఇచ్చినట్లే నేను కూడా లంచం ఇవ్వటానికి పన్నెండు వేల రూపాయలే అడిగాను. డబ్బులు ఇవ్వు డాడీ!" అన్నాడు నానిగాడు.

ఆ మాటలకు కళ్లు తిరిగి పడిపోయాడు ప్రకాష్!

"వాళ్లు...సంపద సృష్టికర్తలు కాదురా నానిగా...దేశ సంపదను బొక్కేవాళ్లు. ఆ అవినీతి తిమింగలాల గురించి తర్వాత చెప్తాగానీ...ముందు మీ నాన్న సంగతి చూద్దాం రా..." అంది కంగారుగా.

కవిత

యుద్ధం అంచున ...

ఎవరి కోసం ఈ యుద్ధం?
ఎందుకోసం ఈ యుద్ధం?
ఆధిపత్యం కోసమా?
భూమి కోసమా?

ఫైటర్ జెట్ విమానాల నుంచి
దూసుకొస్తున్న రాకెట్ లాంచర్లు
కూలుతున్న ఎత్తయిన భవనాలు
శిథిలాల నడుమ నలుగుతున్న దేహాలు.

ఛిద్రమైన శరీర భాగాలతో శవాల కుప్పలు
తెగి పడిన దేహాలతో
ఆకాశాన్నంటిన ఆర్తనాదాలు
అనాథలైన శిశువులు
అంధకారంలో ప్రపంచం భవిష్యత్.

నేలని తాకిన బాంబులు విస్ఫోటనం చెంది
ఎగసి పడుతున్న ధూళి కణాలు
సూర్య కిరణాలని అడ్డుకొని
ప్రపంచాన్నంతటిని చీకట్లలోకి నెట్టివేశాయ్.

ఓ యుద్ధామా
అగ్నికి ఆజ్యం పోసి
నిన్ను ఎగదోసేవారే కానీ
నిన్నెవరూ ఆపే వారే లేరా
ప్రపంచాన్ని కళ్ళున్న కబోధిని చేసేశావ్...!

- కోనేటి నరేష్,
శ్రీసత్యసాయి జిల్లా,
సెల్ : 8499847863.

దహానులో సిపిఎం అభ్యర్థి వినోద్ నికోల్ జయకేతనం

ముంబయి: మహారాష్ట్రలోని దహాను నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి వినోద్ భీవ నికోల్ వరుసగా రెండోసారి ఘన విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి మేధా వినోద్ సురేష్‌పై 5,133 ఓట్ల మెజారిటీతో ఆయన గెలుపొందారు. నికోల్‌కు మొత్తం 1,04,702 ఓట్లు వచ్చాయి. కార్మిక నాయకుడిగా ప్రజల్లో ఆయనకు మంచి ఆదరణ పొందారు.

మహారాష్ట్రలో అత్యంత పేద అభ్యర్థి ఆయనే. శాసన సభ్యుడిగా రైతులు, గిరిజనుల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. విద్యుత్, నీరు, రేషన్, ఆరోగ్య సంరక్షణ, పాఠశాలల వంటి ప్రజా సమస్యలపై అసెంబ్లీలోనూ, బయట గట్టిగా గళం వినిపించారు. ఆల్ ఇండియా కిసాన్ సభ, సిపిఎం నాయకత్వంలో పద్ధ ఆదివాసీలు తిరుగుబాటు జరిగిన ప్రాంతమే దహాను. . గతంలో జవహర్‌గా ఈ ప్రాంతాన్ని పిలిచేవారు. నియోజకవర్గంలోని తలసరి పంచాయతీలో 58 ఏళ్లుగా సిపిఎం అధికారంలో ఉంది. గుజరాత్ సరిహద్దులకు దగ్గరగా ఉన్న దహాను పట్టణ ప్రాంతంలో బిజెపికి పట్టున్నా, గిరిజన ప్రాంతాల్లో సిపిఎంకు బలమైన మద్దతు ఉంది.

ప్రియాంకగాంధీ రికార్డు మెజారిటీ

తిరువనంతపురం: కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ప్రియాంక గాంధీ 4 లక్షల 10 వేల 931 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ప్రియాంకకు 6,22,338 ఓట్లు రాగా, ఆమె సమీప ప్రత్యర్థి, సిపిఐ అభ్యర్థి మోకెరికి 2,11,407 ఓట్లు లభించాయి. బిజెపి తరపున పోటీ చేసిన నవ్య హరిదాస్‌కు 1,09,939 ఓట్లతో మూడోస్థానంలో ఉన్నారు. ఈ విజయంతో ప్రియాంక దీంతో ఆమె పార్లమెంటులో తొలిసారి అడుగుపెట్టబోతున్నారు. ప్రజల ఆశలు, కలలను అర్థం చేసుకుని, అవి నెరవేర్చేందుకు పోరాడతానని ప్రియాంకగాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పార్లమెంట్‌లో నియోజకవర్గ ప్రజల గొంతుగా నిలిచేందుకు ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు.

ఫలితాలపై ఎవరేమన్నారంటే...

మహాయుతి విజయం పట్ల మోదీ హర్షం

ముంబయి : ఎన్నికల ఫలితాలపై పలువురు ప్రముఖులు స్పందించారు. మహారాష్ట్రలో విజయం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసలు కురిపించారు. బిజెపి ప్రధాన కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ కార్యకర్తలు నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని, యువజన శక్తులు, అనువంశిక రాజకీయాలపై సామాజిక న్యాయం సాధించిన విజయమని అన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జార్ఖండ్‌లో పార్టీ ఫలితాలపై మాట్లాడుతూ.. జార్ఖండ్ ప్రగతి అవిశ్రాంతంగా పనిచేస్తామని, ఈ లక్ష్య సాధనకు ప్రతి బిజెపి కార్యకర్త కూడా కట్టుబడి ఉంటారని తెలిపారు.

ఈ ఫలితాలు అనూహ్యం : రాహుల్ గాంధీ

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ... ఈ ఫలితాలు అనూహ్యమని, సమగ్రంగా విశ్లేషిస్తామని అన్నారు. జార్ఖండ్ ఫలితాలపై మాట్లాడుతూ.. రాజ్యాంగంతోపాటు నీరు, అడవులు, భూమిపై విపక్ష కూటమి సాధించిన విజయమన్నారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీని స్థానిక ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించినందుకు గర్విస్తున్నానని అన్నారు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ప్రియాంక పాటుపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

సునామీలా విరుచుకుపడింది : ఉద్ధవ్ థాకరే

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అస్సలు ఊహించలేదని ప్రతిపక్ష నేత, శివసేన (యుబిటి) అధ్యక్షులు ఉద్ధవ్ థాకరే పేర్కొన్నారు. అధికార మహాయుతి సునామీలా విరుచుకుపడిందని వ్యాఖ్యానించారు. ఫలితాలు ఎలా ఉన్నా.. మహారాష్ట్ర హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు.

'మహా' ఫలితాలు ఆశ్చర్యకరం : జైరాం రమేశ్

మహారాష్ట్ర ఫలితాలు ఆశ్చర్యకరమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల పారదర్శకతపై తాము ప్రశ్నలను లేవనెత్తుతూనే ఉంటామన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎన్నికల్లో పారదర్శకతకు సంబంధించిన సమస్యలను లేవనెత్తడం తమ బాధ్యతన్నారు. జార్ఖండ్ వాసులు తమ కోసం పనిచేసే ప్రభుత్వాన్నే గెలిపించారని, విభజనవాద రాజకీయాలను తిరస్కరించారని వ్యాఖ్యానించారు.

లోతుగా పరిశీలిస్తాం : మల్లికార్జున ఖర్గే

మహాయుతి కూటమి 230కు పైగా స్థానాల్లో విజయం సాధించడంతో ఇలాంటి ఫలితాలను తాము ఊహించలేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని లోతుగా పరిశీలించనున్నట్లు, అసలు కారణాలేంటో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

జార్ఖండ్ ప్రజలు మాత్రం తమ హక్కులు, నీరు, అటవీ, భూ సమస్యలకు ప్రాధాన్యమిచ్చారని ఖర్గే పేర్కొన్నారు. అందువల్లే విభజనవాద, నకిలీ రాజకీయాలను తిరస్కరించారన్నారు. జార్ఖండ్‌లో జవాబుదారీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామన్నారు.

ఇది ప్రజాస్వామ్య, లౌకికవాద విజయం : స్టాలిన్

జార్ఖండ్‌లో విజయం సాధించిన హేమంత్ సోరెన్, ఇండియా బ్లాక్‌కు తమిళనాడు సిఎం స్టాలిన్ అభినందనలు తెలిపారు. అధికార దుర్వినియోగంతో కూడిన ప్రతీకార రాజకీయాలతో గత ఐదేళ్లుగా బిజెపి అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ... ధైర్యంగా దృఢ సంకల్పంతో ఎదురొడ్డి నిలబడిన హేమంత్ విజయం సాధించారని ప్రశంసించారు. అన్ని పార్టీలను కలుపుకుని తీసుకెళ్లే ఆయన నాయకత్వంపై జార్ఖండ్ ప్రజలు తమ విశ్వాసాన్ని ఈ ఎన్నికల్లో వ్యక్తపరిచారన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి ఇదో గొప్ప విజయమని అభివర్ణించారు.

ఆర్థిక మంత్రిగా స్కాట్ బెసెంట్

- ట్రంప్ తాజా నియామకం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తన ప్రభుత్వంలోని కీలక పదవుల్లో తన అనుయాయుల్ని నియమిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ విభాగంలో ప్రముఖ బిలియనీర్లు ఎలాన్ మస్క్‌ను, వివేక్ రామస్వామిని నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా అంతర్జాతీయ పెట్టుబడిదారుడు స్కాట్ బెసెంట్‌ను ఆర్థిక మంత్రిగా, అమెరికన్ కాంగ్రెస్ సభ్యురాలు లోరీ చావెజ్ డెరెమెర్‌ను కార్మికశాఖ మంత్రిగా, డాక్టర్ జానెట్ నెషీవాట్‌ను సర్జన్ జనరల్‌గా నియమించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అడ్మినిస్ట్రేషన్ ప్రకటనల్లో అలెక్స్ వాంగ్‌ను ముఖ్యమైన జాతీయ భద్రత ఉపమంత్రిగా డాక్టర్ సెబాస్టియన్ గోర్కాను ఉగ్రవాద నిరోధక శాఖ సీనియర్ డైరెక్టర్‌గా ట్రంప్ శుక్రవారం ప్రకటించారు.

CHANGE OF NAME

I MANDAVA VEDAVANI (Old Surname), W/o Mandava Ravindra Babu, Resident Of D.No: 3-1-94/5A, 10th Lane, Krishna Nagar, Guntur Town, Guntur District-522006. (Old Address). I have changed my surname as KOMMENENI VEDA VANI (New Surname), W/o Mandava Ravindra Babu, Resident of D.No: 2-146, Main road, Nadendla Post, Nadendla Mandalam, Palnadu District-522234. (New Address)

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. ఫోన్ : 0866-2474781, సెల్ : 7625079119

Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A [see proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9(1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా / చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**, విజయవాడ బ్రాంచి వారిచే భౌతికముగా స్వాధీనత చేసుకోబడి **తేది. 13-12-2024న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **శ్రీ మొహమ్మద్ ఆయుబ్ మరియు శ్రీమతి మొహమ్మద్ అత్నిహిక**, చిరునామా : 9-233/16, ఫ్లాట్ నెం. 404, వినాయక రెసిడెన్సీ, పద్మావతి గార్డెన్స్ 2వ ఫేస్, పోరంకి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137 వార్లను ది. 23-11-2024 నాటికి **రూ. 62,54,571/- (అక్షరాలా అరవై రెండు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయి మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర : రూ. 40,50,000/- (అక్షరాలా నలభై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) మరియు **ధరావత్తు సొమ్ము రూ. 4,05,000/- (అక్షరాలా నాలుగు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

ఎన్‌టిఆర్ జిల్లా, పెనమలూరు మండలం, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పోరంకి గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 343/3, అసిస్ట్ నెం. 6866, డి.నెం. 9-233/16 వద్ద మొత్తం 1096.33 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమిలో నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 59 చ॥గ॥లు (49.33 చ॥మీ॥లు) విస్తీర్ణంలోని ఆస్తితో కలిపి పద్మావతి రెసిడెన్సీ-2 (వినాయక రెసిడెన్సీ) నందు 1002 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 90 చ॥అ॥ల కామన్ ఏరియా, 110 చ॥అ॥ల పార్కింగ్‌తో మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 404కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** జె.బి.ఎస్. అపార్ట్‌మెంట్స్, **దక్షిణం :** పద్మావతి గార్డెన్స్ మరియు కామన్ స్థలము, **పడమర :** 34.9 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** విక్రేతలకు చెందిన ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్ మరియు శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

ఏవైనా ఇతర తనఖాలు : లేవు. (Google Co-ordinates 16.475486;80.720347)

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (https:www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి. ఈ-వేలంలో పాల్గొనడానికి www.bankeauctionwizard.comలింకును చూడగలరు.

తేది : 23-11-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

బాలాజీ నగర్ బ్రాంచి : ఉదయం బిల్డింగ్, బాలాజీ నగర్ విజయవాడ - 520013

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాలాజీ నగర్ బ్రాంచి** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002తో చదవబడిన సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు & హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాలాజీ నగర్ బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 13-12-2024న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు

ఇ-వేలం తేది & సమయం : 13-12-2024, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ గోలి భావనాఋషి (ఋణగ్రహీత) తండ్రి : జి. సాంబశివరావు, డి.నెం. 5-455/5, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, ద్వారకా కృష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఆత్మకూరు రోడ్డు, వినాయక నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522503. **శ్రీ గోలి భావనాఋషి (ఋణగ్రహీత)**, తండ్రి : జి. సాంబశివరావు, డి.నెం. 8-212, దుర్గా నిలయం, భార్గవ్‌పేట, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522503. **శ్రీమతి గోలి శివ రాజేశ్వరి, (సహ-ఋణగ్రహీత)** భర్త : గోలి భావనాఋషి, డి.నెం. 5-455/5, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, ద్వారకా కృష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఆత్మకూరు రోడ్డు, వినాయక నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522503. **శ్రీమతి గోలి శివ రాజేశ్వరి, (సహ-ఋణగ్రహీత)** భర్త : గోలి భావనాఋషి, డి.నెం. 8-212, దుర్గా నిలయం, భార్గవ్‌పేట, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522503.

బకాయి మొత్తం : తేది 10-07-2023 నాటికి రూ. 32,64,506/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఒప్పందం రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్ & మండలం, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఏరియా, సమీప డి.నెం. 5-455/5, ఆర్.ఎస్.నెం. 227 వద్ద మొత్తం 947.6 చ॥గ॥లు లేదా 792.314 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 47.73 చ॥గ॥లు లేదా 39.90 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి ద్వారకా కృష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు ఉన్నది. **హద్దులు : తూర్పు :** మొత్తం గోస్పెల్ చర్చ్ ఆఫ్ ఇండియా, మచిలీపట్నం ఆస్తి, **దక్షిణం :** ఆత్మకూరు రోడ్డు మార్జిన్, **పడమర :** తోట నమ్మ ఇతరులకు అమ్మిన ఆస్తి, **ఉత్తరం :** ప్రగడ సరోజినీ & ఇతరుల ఆస్తి.

షెడ్యూల్-బి : గోలి భావనాఋషి & గోలి శివ రాజేశ్వరి గార్ల పేరిట గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్ & మండలం, వినాయక నగర్, ఆత్మకూరు రోడ్డు, ఆర్.ఎస్.నెం. 227 వద్ద నిర్మించిన ద్వారకా కృష్ణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 47.73 చ॥గ॥లు లేదా 39.90 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 925.00 చ॥అ॥లు, కామన్ ఏరియా 225.0 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 125.0 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 102 కి చెందిన నివాస ఫ్లాట్. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2639 / 2021, మంగళగిరి ఎస్.ఆర్.ఓ., **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 35,23,000/- ధరావత్తు : రూ. 3,52,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://ebkray.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ కాంటాక్ట్** నెం. **8897762535 (M)**, బ్రాంచి **Mail ID : ubin0813575@ubinonbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) / రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 21-11-2024
ప్రదేశం : విజయవాడ

ఆథరైజ్డ్ ఆఫీసర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చెలక్కరలో ఎల్‌డిఎఫ్

- పాలక్కాడ్‌లో యుడిఎఫ్

యుఆర్ ప్రదీప్

తిరువనంతపురం : కేరళలో లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వ ప్రజానుకూల విధానాలకు ఆమోదముద్ర వేస్తూ చెలక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో 12,201 ఓట్ల మెజారిటీతో సిపిఎం అభ్యర్థి యుఆర్ ప్రదీప్‌ను ఎన్నుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అలత్తూరు నియోజకవర్గం నుంచి ఎంపిగా కె.రాధాకృష్ణన్ ఎన్నిక కావడంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిగింది. యుఆర్ ప్రదీప్‌కు 64,827 ఓట్లు (41.44 శాతం), సమీప ప్రత్యర్థి అలత్తూరు మాజీ ఎంపి రమ్య హరిదాస్‌కు 52,626 ఓట్లు (33.64) శాతం లభించాయి. బిజెపికి 33,609 ఓట్లు వచ్చాయి. పాలక్కాడ్ ఉప ఎన్నికల్లో యుడిఎఫ్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుంది. అక్కడ యుడిఎఫ్ అభ్యర్థి రాహుల్ మమ్‌గూట్టతిల్ గెలుపొందారు.

దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. బిజెపి 20, కాంగ్రెస్ 7, టిఎంసి 6, ఆప్ 3, ఎస్‌పి 2, ఎస్‌కెఎం 2, ఆర్ఎల్‌డి 1, సిపిఎం 1, హెచ్ఎఎం 1, జెడియు 1, ఎజిపి 1, యుపిపిఎల్ 1, బిఎపి 1, ఎన్‌పిపి 1 గెలుచుకున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది స్థానాలకు పోటీ జరగ్గా, ఆరు బిజెపి, రెండు ఎస్‌పి, ఒకటి ఆర్ఎల్‌డి గెలుపొందాయి. రాజస్థాన్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలకు పోటీ జరగ్గా, ఐదు స్థానాలను బిజెపి, కాంగ్రెస్, బిఎపి చెరొకటి గెలుచుకున్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆరు స్థానాలకు ఎన్నికలు జరగ్గా, ఆరు స్థానాలనూ టిఎంసి సొంతం చేసుకుంది. అస్సాంలో ఐదు స్థానాలకు ఎన్నిక జరగ్గా, మూడు బిజెపి, ఒకటి యుపిపిఎల్, ఒకటి ఎజిపి గెలుచుకున్నాయి. బీహార్‌లో నాలుగు స్థానాలకు ఎన్నిక జరగ్గా, రెండు బిజెపి, ఒకటి జెడియు, ఒకటి హెచ్ఎఎం గెలుచుకున్నాయి.

కర్ణాటకలో మూడు స్థానాలకు ఎన్నిక జరగ్గా, మూడింటినీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పంజాబ్‌లో నాలుగు స్థానాలకు ఉప ఎన్నిక జరగ్గా, అందులో ఆప్-3 స్థానాలను, కాంగ్రెస్ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. మధ్యప్రదేశ్‌లో రెండు స్థానాలకు ఉప ఎన్నిక జరగ్గా, బిజెపి, కాంగ్రెస్ చెరొకటి సొంతం చేసుకున్నాయి. కేరళలో రెండు స్థానాలకు ఉప ఎన్నిక జరగ్గా సిపిఎం, కాంగ్రెస్ చెరొకటి గెలుచుకున్నాయి. సిక్కింలో రెండు స్థానాలకు ఎన్నిక జరగ్గా, రెండింటిని ఎస్‌కెఎం సొంతం చేసుకుంది. మేఘాలయలో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగ్గా, ఒకదాన్ని ఎన్‌పిపి గెలుచుకుంది. గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లలో చెరొక స్థానాలకు ఎన్నిక జరగ్గా, బిజెపి గెలుచుకుంది.

ఎల్‌డిఎఫ్‌పై ప్రజాభిమానం

- పినరయి విజయన్

తిరువనంతపురం : కేరళలోని చెలక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎల్‌డిఎఫ్‌కు ప్రజలు అఖండ విజయాన్ని అందించారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ తీర్పు తమకు శక్తినిస్తుందని చెప్పారు. అన్ని రకాల మతతత్వాలకు వ్యతిరేకంగా ఎల్‌డిఎఫ్ లౌకిక ఓటును పొందగలిగిందని చెప్పారు. లౌకిక రాజకీయాలను నిలబెట్టాలనే సందేశాన్ని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేకత అంటూ చేసిన ప్రచారం ప్రజలను ప్రభావితం చేయలేదని, అబద్ధాలను, వివాదాస్పద ప్రచారాన్ని ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. మతోన్మాద శక్తుల సహాయంతో పాలక్కాడ్‌ను యుడిఎఫ్ నిలబెట్టుకున్నప్పటికీ అక్కడ ఎల్‌డిఎఫ్‌కు గతం కంటే ఎక్కువ ఓట్లు లభించాయని చెప్పారు.

మహారాష్ట్రలో 'మహాయుతి'

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌సిపి (ఎపీ) 86 స్థానాలలో అభ్యర్థులను నిలిపాయి.మహారాష్ట్ర ఎన్నికలలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడానికి ప్రధానంగా లడ్కీ బహిన్ పథకం దోహదపడిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మహిళకు రూ.1500 చొప్పున ఆర్థికసాయం అందుతోంది. లోక్‌సభ ఎన్నికలలో ఎదురు దెబ్బలు తిన్న తర్వాత మహాయుతి ప్రభుత్వం ఓటర్లను ఆకర్షించేందుకు అనేక పథకాలను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలలో పరాజయం తర్వాత బిజెపి, ఆర్ఎస్ఎస్ మరింతగా మతోన్మాద భావజాలాన్ని వెదజల్లడంతోపాటు సమన్వయంతో పనిచేశాయి. దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ కీలక నేతలుగా తమ స్థానాలను సుస్థిరం చేసుకోవడంతో ఎన్‌డిఎ విజయం సాధించగలిగింది.

మరోవైపు శివసేన (యుబిటి) ఎన్‌సిపి (శరద్ పవార్) పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోయాయి. ఈ పరిణామం ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్‌లకు గట్టి ఎదురు దెబ్బగా భావించవచ్చు. భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలలో వీరు నిర్వహించబోయే పాత్రపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఎన్నికలలో సమర్థవంతమైన వ్యూహాన్ని రూపొందించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ, దాని అగ్రనేత రాహుల్ గాంధీ దారుణంగా విఫలమయ్యారు. లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు అందించిన విజయాలను శాసనసభ ఎన్నికలలో అందిపుచ్చుకోలేకపోయారు. ఈ ఫలితాలు మహారాష్ట్రలో కాంగ్రెస్ బలహీనతలను బయటపెట్టాయి. ఎన్‌డిఎకు దీటైన ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందు ఉంచడంలో కూడా ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయి.

తదుపరి సీఎంపై మంతనాలు

ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో అధికార మహాయుతి కూటమిలో అప్పుడే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఎక్కువ స్థానాలు గెలుచుకున్న పార్టీకి చెందిన వారే ముఖ్యమంత్రి కావాలని ఎక్కడా లేదని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి లడ్కీ బహిన్ యోజన పథకం అధికార కూటమికి ఓట్ల వర్షం కురిపించిందని అంటూ మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పదవి కోసం తీవ్రంగా పోటీ పడుతున్న బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్ మాత్రం మూడు పార్టీలు కలిసి నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు. 'ముఖ్యమంత్రి పదవిపై కూటమిలో విభేదాలేవీ లేవు. మొదటి రోజు నుండే మేమంతా స్పష్టతతో ఉన్నాం. మూడు పార్టీల నేతలు కూర్చొని సిఎంను నిర్ణయిస్తారు' అని ఆయన తెలిపారు.

ప్రభావం చూపలేకపోయిన చిన్న పార్టీలు

మహారాష్ట్ర ఎన్నికల సమరంలో తలపడిన చిన్న చిన్న పార్టీలు ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాయి. రాజ్ థాకరే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్), ప్రకాష్ అంబేద్కర్ నాయకత్వంలోని వంచిత్ బహుజన్ అఘాడీ (విబిఎ) పార్టీలు ఓటర్లను ఆకట్టుకోలేక చతికిలపడ్డాయి. ఎంఎన్ఎస్ నుండి 125 మంది, విబిఎ నుండి 200 మంది పోటీ చేసినా ఒక్కరూ శాసనసభలో ప్రవేశించలేకపోయారు. రాజ్ థాకరే కుమారుడు అమిత్ థాకరే ముంబయిలోని మహిమ్‌లో మూడో స్థానానికే పరిమితమయ్యారు. రాజు షెట్టి నాయకత్వంలోని స్వాభిమాని పక్ష 19 మందిని పోటీకి నిలిపినా ఒక్కరినీ గెలిపించుకోలేకపోయింది. పశ్చిమ మహారాష్ట్రలో రైతులపై ఆపార్టీ కొంతమేర ప్రభావం చూపుతుందని భావించినప్పటికీ అలా జరగలేదు.

జార్ఖండ్‌లో జెఎంఎం ఫ్రంట్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తోంది. అధికారంలోకి వస్తే ఈ మొత్తాన్ని డిసెంబర్ నుండి రూ.2,500కు పెంచుతానని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో 6.6 లక్షల మందికి అందుతున్న సామాజిక భద్రతా పథకాలను 30 లక్షల మందికి విస్తరింపజేయడం కూడా ఇండియా కూటమికి కలిసొచ్చింది. కోవిడ్ కష్టకాలంలో వలస కార్మికులకు హేమంత్ ప్రభుత్వం అన్ని విధాలా బాసటగా నిలిచింది. జార్ఖండ్‌లో బంగ్లాదేశ్ చొరబాటుదారుల ప్రవేశంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన ప్రచారం బిజెపికి ఉపకరించకపోగా బెడిసికొట్టింది. ముస్లింలను చొరబాటు దారులుగా అభివర్ణించడం, ఆదివాసీల భూములను దోపిడీ చేయడానికి వారిని మైనారిటీలు వివాహం చేసుకుంటున్నారని ప్రచారం చేయడం వంటి ఎత్తుగడలు విద్వేషాలను రెచ్చగొట్టడానికి, విభజనకే దారితీస్తాయని ప్రజలు అర్థం చేసుకున్నారు. జార్ఖండ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి ప్రచారం విద్వేష పూరితంగా సాగింది. బిజెపి నేతలు విష ప్రచారం సాగించిన సాంతల్ పరగణాలో కూడా జేఎంఎంకు మంచి విజయాలు లభించాయి. పాత తరం నేతలైన బాబూలాల్ మరాండీ, అర్జున్ ముండాలనే ఇప్పటికీ బీజేపీ ముందు పెట్టుకొని ప్రచారం చేయడం ఆ పార్టీ ఓటమికి కారణమైందని విశ్లేషకులు చెబుతున్నారు.

గాజాలో కాల్పుల విరమణపై అమెరికా వీటో

- భద్రతా మండలిలో ఆరోసారి యుఎస్ఎ వీటో చేయడంపై చైనా ఆగ్రహం

న్యూయార్క్ : గాజాలో తక్షణమే, బేషరతుగా, శాశ్వత కాల్పుల విరమణకు పిలుపునిస్తూ, 10 తాత్కాలిక సభ్య దేశాలు ప్రవేశపెట్టిన కొత్త తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలోని 14మంది సభ్యులు ఓటు వేశారు. బందీలందరినీ తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని కూడా ఆ తీర్మానం పిలుపునిచ్చింది. ఈ తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. 13మాసాలుగా కొనసాగుతున్న గాజాలో కాల్పుల విరమణను డిమాండ్ చేస్తూ భద్రతా మండలి సాగించే ప్రయత్నాలను అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది ఆరవసారి. తాజా ఓటింగ్‌తో చైనా తీవ్ర అసంతృప్తికి గురైందని ఆ దేశ శాశ్వత రాయబారి ఫు కాంగ్ వ్యాఖ్యానించారు. అమెరికా ఒక్కసారి ఉపయోగించే వీటో అధికారంతో గాజా ప్రజల ఆశలన్నీ అణగారిపోతున్నాయని విమర్శించింది. వారిని చీకటి, నిరాశా నిస్పృహల్లోకి నెట్టేవేస్తోందని పేర్కొంది. గత 13మాసాలుగా గాజా విషయంలో మండలి విఫలమవుతు వస్తోందని పేర్కొంది.

బీరుట్‌పై ముమ్మర దాడులు

- 11మంది మృతి
- గాజాలో గత 24గంటల్లో 120మంది మృతి

గాజా, బీరుట్ : లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయిల్ ఆర్మీ ముమ్మరంగా వైమానిక దాడులు జరిపింది. సెంట్రల్ బీరుట్‌లోని బాస్తా ప్రాంతంలో జరిగిన దాడిలో 11మంది మరణించగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. దక్షిణ బీరుట్ శివారు ప్రాంతాలైన హదత్, చోయిఫాత్ ఏరియాల్లో కూడా వైమానిక దాడులు జరిగాయి. కేవలం గంట వ్యవధిలో ఈ దాడులు చోటు చేసుకున్నాయి. హిజ్బుల్లా స్థావరాలను, వారి ఆయుధ డిపోలను లక్ష్యంగా చేసుకున్నామని చెబుతుండగా, ప్రాణాలు కోల్పోయింది సామాన్యులే. వారిలో ఎక్కువగా చనిపోతోంది మహిళలు, పిల్లలే. టైర్ నగరంలోని బీచ్‌లో ఇజ్రాయిల్ జరిపిన డ్రోన్ దాడిలో ఇద్దరు జాలర్లు మరణించారు. టైర్ నగరంలో గతంలో వైమానిక దాడులు ఎక్కువగా జరిగేవి, తాజాగా భూతల దాడులకు దిగిన ఇజ్రాయిల్ తీవ్ర విధ్వంసానికి పాల్పడుతోంది. ఎక్కడ చూసినా నేలమట్టమైన భవనాలే కనిపిస్తున్నాయి. రహదారులు ఎక్కడా సరిగా లేవు. శిథిలాల దిబ్బలతో, రాళ్ళు రప్పలతో వీధులు నిండిపోయాయి.

మరోవైపు గాజా వ్యాప్తంగా కొనసాగుతున్న దాడుల్లో గత 48గంటల్లో 120మంది మరణించారు. 205మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు గాజాలో 44,176మంది పాలస్తీనియన్లు మరణించగా, 1,04,473మంది గాయపడ్డారు. లెబనాన్‌లో 3,645మంది మరణించగా, 15,355మంది గాయపడ్డారు. గాజాలో నిర్ధారించిన మృతుల్లో 80శాతం మంది సామాన్య పౌరులేనని, నివాస భవనాలపై జరిగిన దాడుల్లో మరణించినవారేనని పాలస్తీనా శరణార్థుల వ్యవహారాలు చూస్తున్న ఐక్యరాజ్య సమితి సంస్థ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) పేర్కొంది.

ఆర్థిక నేరగాడు అదానీ అరెస్టుకు డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ధర్నా చేశారు. జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ.. 2019-20 మధ్య సెకి ఒప్పందమే గాక రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్‌ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరం పోర్టు వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూపు సంస్థలతో నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సంపదను వారికి ధారాదత్తం చేసిందన్నారు. విజయనగరం, బొబ్బిలి, దత్తిరాజేరు మండలం మానాపురం వద్ద నిరసనలు తెలిపారు. రాజమహేంద్రవరం శ్యామల సెంటర్‌లో నిర్వహించిన ధర్నాలో తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ.. అమెరికా న్యాయ స్థానాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా అదానీపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా మండల కేంద్రమైన యడ్లపాడు, గుంటూరు జిల్లా పెదకాకాని, సుందరయ్య కాలనీలో నిరసన, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పోలీస్ బొమ్మ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ.. అదాని గ్రూప్‌తో చేసుకున్న ఒప్పందాలనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లో, బుట్టాయగూడెం, కుక్కునూరులో, ఒంగోలు సాగర హోటల్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఒంగోలు జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ... అదానీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

గౌతమ్ అదానీ, సాగర్‌లకు అమెరికా సెక్ సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినప్పటికీ లేదా లొంగిపోయినప్పటికీ ఆయనను విచారణ చేపట్టడానికి కూడా చాలా సమయం పడుతుంది. విచారణ చేపట్టాలంటే దానికి ముందుగా, సాక్ష్యాధారాలు, ఇతర చట్టపరమైన ప్రశ్నల ఆమోదయోగ్యతపై సవాలు చేయడానికి అదానీ తరపు న్యాయవాదులకు అవకాశం వుంది. ఒకవేళ దోషిగా తేలినట్లైతే దశాబ్దాల తరబడి జైలు జీవితాన్ని అనుభవించాల్సి వుంటుంది. అలాగే జరిమానా విధింపు కూడా వుంటుంది. ఈ కేసును పర్యవేక్షించే న్యాయమూర్తి అంతిమ నిర్ణయానుసారమే శిక్ష ఏదైనా వుంటుంది. విదేశాల్లో ముడుపుల కేసులో అదానీకి ఐదేళ్ల జైలు శిక్ష పడొచ్చు. సెక్యూరిటీలు, వైర్‌ల అవకతవకలకు, న్యాయాన్ని అడ్డుకోవడం, కుట్ర అభియోగాలకు గానూ 20ఏళ్ల వరకు శిక్ష వుండవచ్చు. అదానీని దోషిగా తేల్చాలంటే 12మందితో కూడిన జ్యూరీ అవసరం. తనపై వచ్చిన తీర్పును అదానీ అప్పీల్ చేసుకోవచ్చు.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

HAVE A HOME A CAN FIN HOME
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

CIN No.: L85110KA1987PLC008699
డి.నెం.4-1-1, గాయత్రీ ప్లాజా, 1వ అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 76250 79146
ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్** వారిచే **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడి **తేది. 17.12.2024న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **శ్రీ వెరిచర్ల శ్రీనివాస రావు (ఋణగ్రహీత)** మరియు **శ్రీమతి వెరిచర్ల శ్రీలత (సహ-ఋణగ్రహీత) వార్లను తేది. 23.11.2024 నాటికి రూ. 33,72,057/- (అక్షరాల ముప్పై మూడు లక్షల డెబ్బై రెండు వేల యాభై ఏడు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ. 17,90,000/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ. 1,79,000/- (అక్షరాల ఒక లక్షా డెబ్బై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం. 227/4, డోర్ నెం. 4-90లో ఉన్న 65 చ॥గ॥ లేదా 54.6 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనమునకు. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి రోడ్డు, **దక్షిణం:** కె వెంకటేశ్వర్లు గారి ఆస్తి, **పడమర:** ఎల్ నాగేశ్వరరావు గారి ఆస్థి, **ఉత్తరం:** ఉమ్మడి గల్లీ బజార్.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్: (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.
ఇ-వేలంలో పాల్గొనడానికి www.bankeauctionwizard.com లింక్‌ను చూడగలరు.

తేది : 23.11.2024
ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నీడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

nido HOME FINANCE

(గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)
నమోదిత కార్యాలయం : 5వ అంతస్తు, టవర్ 3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070
శాఖా కార్యాలయం చిరునామా : 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట, హైదరాబాద్-500016

ఇ-వేలం- చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2002, మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద ఇ-వేలం ద్వారా విక్రయం.

సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా రుణబకాయిల రికవరీ ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, ఇతర వర్తించే ఖర్చులు, ఛార్జీల కోసం ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తి **'ఎక్కడ ఎలా వున్నది అలా, అక్కడ ఏది వుంటే అది'** అన్న ప్రాతిపదికపై విక్రయించబడును. ఈ దిగువ పేర్కొన్న ఆస్తిని రుణగ్రహీత(లు), సహరుణగ్రహీత(లు), హామీ దారు(లు) పొందిన రుణ సౌకర్యాల కోసం మెస్సర్స్ **నీడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది) కు తనఖా పెట్టబడినవి. ఈ దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ అస్సెట్స్‌ను సెక్యూర్డ్ క్రెడిటార్ లాంఛనపూర్వకంగా స్వాధీనం చేసుకున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేరు	రికవరీ మొత్తం	రిజర్వ్ ధర మరియు ఇఎండి	వేలం తేదీ మరియు సమయం
2.	గంజికుంట కోదండ రామాంజనేయులు (రుణగ్రహీత), గంజికుంట శ్రీనివాసరావు (సహ రుణగ్రహీత)	22.11.2024 నాటికి రుణ ఖాతా నెం.: LVIJSBB0000094543 లో బకాయి మొత్తం రు.42,09,509.51/- (నలభై రెండు లక్షల తొమ్మిది వేల ఐదు వందల తొమ్మిది రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ + చట్టపరమైన ఖర్చులు.	రూ. 33,40,884/- (ముప్పై మూడు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) బయానా మొత్తం రూ. 3,34,088.4/- (మూడు లక్షల ముప్పై నాలుగు వేల ఎనభై ఎనిమిది రూపాయల నాలుగు పైసలు మాత్రమే)	17/12/2024 ఉ.11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ (5 నిమిషముల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

తనిఖీ తేది మరియు సమయం : 10-12-2024 ఉ. 11 గంటల నుండి మ. 3 గం.ల మధ్య
భౌతిక స్వాధీనతా తేది : 26.06.2024

సెక్యూర్డ్ అస్సెట్ వివరణ : జిఆర్ ఎన్‌క్లేవ్ 1వ అంతస్తు బేరింగ్ ఫ్లాట్ నం. 201 మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ డో.నం. 254 గుండిమెడ గ్రామ పంచాయతీ తాడేపల్లి మండలం గుంటూరు-522501. **హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** మెట్లు, లిఫ్ట్ మరియు కామన్ కారిడార్.

గమనిక : 1. వేలం ప్రక్రియ ఆన్‌లైన్‌లో **https://sarfaesi.auctiontiger.net** ద్వారా నిర్వహించబడును. కేవలం తమ ఇ-మెయిల్, ఐడి ప్రూఫ్, ఫోటోప్రూఫ్, పాన్‌కార్డ్ కలిగి, ఇఎండిని DEMAND DRAFT/ NEFT/RTGS ద్వారా చెల్లించిన బిడ్డర్లు మాత్రమే **ఆన్‌లైన్** ఇ-వేలంలో పాల్గొనేందుకు అర్హులు.
2. ఆసక్తి కలిగిన బిడ్డర్లు తమ ఇఎమ్‌డిని డిమాండ్ డ్రాఫ్ట్/ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్ ద్వారా **లబ్దిదారు సంస్థ పేరు : నీడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ నం.: 65226845199, సర్ఫసీ- ఆక్షన్, నీడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : SBIN0001593** వద్ద **చెల్లించాల్సి వుంటుంది.**
3. ఇఎండితో సహా ఆన్‌లైన్‌లో బిడ్‌ఫారమ్ దరఖాస్తును దాఖలు చేయుటకు చివరి తేదీ 16-12-2024
4. విక్రయం యొక్క వివరమైన నియమ నిబంధనలకోసం **https://sarfaesi.auctiontiger.net** లేదా **శ్రీ మౌలిక్ శ్రీమలి, ఫోన్ : +91- 6351896643/ 9173528727** ద్వారా కానీ, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి **Support@auctiontiger.net** ద్వారా కానీ సంప్రదించగలరు.

మొబైల్ నెం.: 7207645328/8885161710/8885462308
తేదీ : 24.11.2024

సం/- అధీకృత అధికారి, నీడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)

సింహం సన్మానం

ఒక అడవిలో కొన్ని జంతువులు నివసిస్తుండేవి. ఆ అడవికి రాజైన సింహం తనకు ఎదురులేదనే గర్వంతో అడవిని పరిపాలిస్తూ జంతువులను బెదిరించి దాడి చేసి చంపుకు తినేది. సింహం ఆగడాలు మితిమీరిపోయాయి. సింహం చేష్టలతో చిర్రెత్తిన నక్క దానికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకున్నది. తన సహచరులైన తోడేలు, జింక, ఏనుగులతో ఓ ఆలోచన చేసింది.

ఒకరోజు ఈ నాలుగు కలిసి సింహం దగ్గరకు వెళ్ళి సింహాన్ని ఎంతో పొగిడాయి. 'తామంతా కలిసి అడవికి రాజైన తమరికి సన్మానం చేయ సంకల్పించామని, త్వరలో సన్మాన కార్యక్రమం ఉంటుంద'ని సింహాన్ని ఆహ్వానించాయి.

మరునాడు ఉదయమే తన సహచరులతో అడవిలోకి వెళ్ళిన నక్క ఒక లోతైన ఇరుకు గుంత దగ్గరికి వాటిని తీసుకువెళ్ళింది. వాటి సహాయంతో దానిపై సన్నని కర్రలు పేర్చి, ఆకులతో నిండుగా కప్పేసి దాని పైన లేత కొమ్మలతో చక్కని ఆసనం ఏర్పాటు చేసింది. పైన పందిరి వేసి పూలతో అందంగా అలంకరించి సన్మాన వేదికను సిద్ధం చేసింది.

అడవిలో చాటింపు చేయించి, మృగరాజు సన్మానానికి అందరూ హాజరు కావాలని చెప్పింది. సింహానికి కూడా కబురు చేసింది. కార్యక్రమ స్థలం జంతువుల రాకతో హడావుడిగా ఉంది. సన్మానానికి వస్తున్న సింహానికి నక్క తన సహచరులతో సాగర స్వాగతాలు పలికింది. జంతువులన్నీ సింహాన్ని పూల మాలలతో సత్కరించాయి. మరికొన్ని పుష్పగుచ్ఛాలు ఇవ్వడానికి వేదిక చుట్టూ గుమిగూడాయి. ఇంతలో నక్క చేసిన సైగమేరకు, వేదిక వద్దకు వచ్చిన ఏనుగు మెల్లగా తన కాళ్ళతో గుంతపై వేసిన కర్రలను వెనక్కు నెట్టింది. అంతే.. దబ్బున సింహం ఆ గుంతలో పడింది. ఇదంతా నక్క పన్నాగమని గ్రహించి పైకి లాగమని కోపంగా గర్జించింది.

నక్క సింహం మాటలకు బెదరలేదు. కొంత సేపటికి జంతువులన్నీ అక్కడి నుండి వెళ్ళిపోయాయి. రెండు రోజుల తరువాత నక్క వచ్చి గుంతలోకి చూసింది. తిండి లేక సింహం బాగా నీరసించిపోయింది. ఈసారి 'తనని కాపాడమ'ని దీనంగా వేడుకుంది. సింహంలో వచ్చిన మార్పును నక్క గ్రహించింది.

'మిత్రమా నీ మీద నాకు ఎలాంటి కోపం లేదు. నువ్వు అడవిలోని జంతువులను ఎంతో హింసిస్తున్నావు. ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తావో తెలియక అవన్నీ భయం భయంగా బతుకుతున్నాయి. అందుకే నేను ఇలా చేశాను. ఇప్పటికైనా నీ తప్పు తెలుసుకో. జంతువులను వేటాడం మానేస్తానని చెబితేనే నిన్ను రక్షిస్తాను. లేకుంటే ఈ గుంతలోనే కుంగి కృశించి చస్తావు' అని బెదిరించింది. సింహం పశ్చాత్తాపపడి 'సరేనని' మాట ఇచ్చింది. నక్క, ఏనుగు సహాయంతో సింహాన్ని బయటికి తీసింది.

- నాగరాజు కామర్సు,
92480 93580.

నేను గీసిన బొమ్మ



అబ్దుల్లా హాజీ,
5వ తరగతి,
ఎస్‌కెవిటి గవర్నమెంట్ హైస్కూల్,
రాజమహేంద్రవరం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com



మహిళలపై హింసలో మనువాదం వాటా ఎంత?

ఆధునిక యుగంలో మనం ఎంతో పురోగమిస్తున్నామని చెప్పకుంటున్నప్పటికీ- మహిళలపై హింస రకరకాలుగా సాగుతూనే ఉంది. స్త్రీల పట్ల వివక్షకు, హింసకు మూలాలు మన సమాజంలోనే ఉన్నాయి. 'మొగుడ్ని కొట్టి మొగసాలకు ఎక్కింది' లాంటి సామెతలు ఇప్పటికీ మనం వింటూనే ఉన్నాం. కానీ, నిజానికి ఏం జరుగుతోంది? మన దేశంతో సహా ప్రపంచ దేశాల్లో నూటికి 30 మంది స్త్రీలు మొగుడు చేత దెబ్బలు తింటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (హెచ్‌డబ్ల్యుఒ) గణాంకాలు చెబుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే) 5 కూడా ఇదే చెప్తోంది. 'మొగుడు కొట్టినందుకు కాదు, తోడికోడలు దెప్పినందుకు' లాంటి సామెతలు స్త్రీలు అణచివేతకు అలవాటు పడే ధోరణిని నూరి పోస్తున్నాయి. మొగుడు చేతిలో దెబ్బలు తిన్నా, హింసకు గురైనా ఇంటిగుట్టు బయట పెట్టొద్దనే 'బాధ్యత'ను బోధిస్తున్నాయి. అందుకే నూటికి 87 మంది ఆడవాళ్లు తమ మీద ఇంట్లో వాళ్ళు పెట్టే శారీరక మానసిక బాధలను బయటికి చెప్పరంట. ఈ విషయాన్ని కూడా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే రిపోర్టే చెబుతోంది. ఇలా సర్దుకుపోయే ధోరణి వల్ల స్త్రీలపైన హింస యథేచ్ఛగా సాగుతోంది. దీనివల్ల అత్యధిక శాతం ఆడవాళ్ల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా పూర్తిగా దెబ్బ తింటుందని, జీవితాంతం వారిని ఆ సమస్యలు ఏదో ఒక రూపంలో వెంటాడుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్తోంది. గృహహింస సర్దుకుపోవడంతో ఆగదని, అది ఇంట్లో పిల్లల పైనా ప్రభావం చూపిస్తోందని ఈ సంస్థ లెక్కలతో సహా వెల్లడించింది. 'పెళ్ళాన్ని, తల్లిని, ఆడవాళ్ళని వేధించడం సహజం' అని మగపిల్లలు అనుకుంటుంటే- 'హింసను భరించటం తమ తలరాత' అని ఆడపిల్లలు అనుకునే పరిస్థితి దాపురిస్తున్నదని వివరించింది.

ఈ హింసకు మూలం ఎక్కడ?

భూస్వామ్య భావజాలం ఎక్కువగా ఉండే ఆసియా దేశాల్లో గృహహింస చాలా ఎక్కువ ఉంటుంది. పారిశ్రామిక విప్లవాలు వచ్చిన యూరప్, అమెరికా దేశాల్లో కూడా మహిళలపై హింస ఉంది. కానీ, అక్కడ ఇక్కడంత తీవ్రంగా లేదు. గృహహింస తప్పు అనే భావన ఆ సమాజంలో బలంగా ఉంది. దానివల్ల స్త్రీలలో హింసకు ఎదురు తిరిగి పోరాడేతత్వం ఉంటుంది. మన దగ్గర అలా లేదు. వేళ్లూనుకుపోయిన మనువాద భావాలే అందుకు కారణం. సీతా సావిత్రి కథలు మన నోళ్లు మూయిస్తాయి. 'మొగుడు అన్నాక కొట్టకుండా ఉంటాడా' అనే సూక్తులు మన చుట్టూ ఊహ తెలిసినప్పటి నుంచీ వినపడతా ఉంటాయి. బయటపడి మాట్లాడే అవకాశం కూడా లేదు. 'ఇంటిగుట్టు బజారుకు ఈడుస్తావా? కుటుంబ గౌరవం కోసం ఆ మాత్రం సరిపెట్టుకోలేవా?' అన్న ఊరడింపులూ, హుంకరింపులూ బాధితులను నోరెత్తనీయవు.

అలాగే, మనలాంటి దేశాల్లో స్త్రీల శ్రమకు గుర్తింపు లేదు. ఉన్నా అది నామమాత్రం. ఈ ధోరణి కూడా హింసకు, వివక్షకూ ఒక కారణం. ఆడవాళ్లు ఇంటా బయటా నిరంతరంగా చాకిరీ చేస్తూనే ఉన్నా- ఆ శ్రమకి గుర్తింపు ఉండదు. పెయిడ్ ఎంప్లాయ్మెంట్ (వేతనంతో కూడిన ఉపాధి) పాశ్చాత్య దేశాలతో పోల్చుకుంటే మన దగ్గర తక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో రైతు, వ్యవసాయ కుటుంబాల్లో స్త్రీలు మగవాళ్ళ కన్నా ఎక్కువే చాకిరీ చేస్తారు. కానీ, ఆ చాకిరికి ఎక్కడా గుర్తింపు ఉండదు. ఏ ప్రభుత్వమూ లెక్క కట్టదు. ఒక మాటలో చెప్పాలంటే మహిళల పరిస్థితి 'క్షణం తీరిక లేదు, దమ్మిడి ఆదాయం లేదు' అన్నట్లు ఉంటుంది. కాబట్టి ఇష్టం ఉన్నా, లేకపోయినా అత్తిల్లు లేదా భర్త తోటి కలిసి ఉంటున్న ఇల్లు వదిలి పోవడానికి లేదు. పక్షికైనా సొంత గూడున్నదేమో గాని స్త్రీకి నాది అని చెప్పుకునే ఇల్లు లేదు. మగాడు 'పో' అంటే ఇంట్లో నుంచి పోవాల్సిందే! బయటకు పోయి ఏదైనా ఉద్యోగం చేసుకుని బతికే అవకాశాలు బాగా తక్కువ. ఇలా రకరకాల కారణాల వల్ల ఎదురు తిరిగే మనస్తత్వం తక్కువగా ఉంటుంది. హింసను మౌనంగా భరించక తప్పని పరిస్థితి ఉంటుంది.

మనువాదం ప్రభావం

స్త్రీల పట్ల సాగుతున్న చిన్నచూపు, హింసలో మనువాదం ప్రభావం చాలా ఉంది. ఉదాహరణకు 'స్త్రీ ధర్మాలు' పేరుతో మనుస్మృతి ఐదో అధ్యాయంలో బోధించిన విషయాలను చూడండి. : "బాలిక అయినా, యువతి అయినా, ముసలిది అయినా స్త్రీ స్వతంత్రించి గృహకార్యాలను చేయరాదు. బాల్యంలో తండ్రి చెప్పుచేతల్లో, యవ్వనంలో భర్త అదుపాజ్ఞల్లో, భర్త మరణానంతరం కొడుకు ఆధీనంలో ఉండాలి. స్త్రీ ఎన్నడూ తన తండ్రిని, భర్తను, కొడుకులను విడిచి ఉండరాదు. అలా దూరంగా ఉండాలని కాంక్షిస్తే మాతాపితరుల వంశాలు రెండింటికి చెడ్డ పేరు వస్తుంది. భర్తకు తన పట్ల ఇష్టం ఉన్నా, లేకున్నా భార్య చిరునవ్వుతో ఉండాలి. ఇంటి పనుల్లో నేర్పరితనాన్ని కలిగి ఉండాలి. గృహ సామగ్రిని పదిలంగా అమర్చాలి. పొదుపుతనాన్ని కలిగి ఉండాలి.' ఇది మనుస్మృతి- 5వ అధ్యాయంలోని 147,148,149, 150 శ్లోకాల ఉద్బోధ.

మనువు శాసనం ప్రకారం ... భర్తకి తన మీద ఇష్టం ఉన్నా, లేకపోయినా భార్య చిరునవ్వుతో ఉండాలి అంట. వివాహ సమయంలో చెప్పే మంత్రాల్లోనూ ఈ విషయాలను ఉటంకిస్తారు. "భర్త మరణించినా ఆమె ఇంకొకరిని వివాహ మాడరాదు. పర పురుషునితో కూడరాదు. శ్రాద్ధ తర్పణాదుల యందు అనాసక్తితో ఉండి భర్తకు అథోగతి కలిగించరాదు. ఒక కన్యను వివాహం చేసుకున్న వాడు ఆమెకు అన్ని విధాలా సుఖాన్ని కల్పించువాడు అవుతున్నాడు. సంగమసుఖంతో సహా సర్వ సౌఖ్యాలను కలిగించడమే గాక పరలోక సాధనమైన పతి ఆదరణకు సాటిరాగలదేది లేదు కదా. భర్త సదాచార శూన్యుడైనా, ఇంకో స్త్రీ పట్ల అనురాగం ప్రదర్శించేవాడైనా, విద్యాది సుగుణాలు లేకపోయినా భార్య భర్తను నిరాదరణ చేయ కూడదు. భర్తను దేవునిలా పూజించటం పతివ్రత ధర్మం. పురుషుడు ఒక భార్యతో కాకుండా ఇంకొక భార్యతో యజ్ఞాది క్రియలు నెరవేర్చుకోగలడు. స్త్రీని భర్తను విడిస్తే ఆమె మరొకరితో కలిసి యజ్ఞం చేసే అర్హత లేదు. భర్త అనుమతి లేనిదే ఏ వ్రతమూ లేదు. భర్తకు చేసే శుశ్రూష చేతనే భార్యకు స్వర్గలోక అర్హత కలుగుతుంది. భర్త బతికున్నా, చనిపోయినా అతడి భావాలనెరిగివున్న భార్య అతని ఇష్ట ప్రకారం నడుచుకోవాలి. అందుకు విరుద్ధంగా ఎటువంటి పనీ తలపెట్టరాదు. మృతి చెందినా భర్తకు ఇష్టం లేని పనిచేస్తే ఆమె పరపురుషునితో రమించినంత తప్పు. భర్త మరణించాక పతివ్రత అయిన స్త్రీ కందమూల ఫలాలు భక్షిస్తూ దేహాన్ని కృశింప చేసుకోవడం ద్వారా ఆ భర్త సన్నిధినే నిరంతరం కాంక్షిస్తున్నట్లు. లేకున్నచో పరపురుషుడిని స్మరించినట్లే. భర్త గతించాక భార్య ఓర్పు, నియమాలు కలదై తన భర్తకు ఎటువంటి పనులు ముఖ్యమో వాటిని అవలంబించాలి. మద్య మాంసాలను, సంభోగాన్ని కోరనిదై, మరణ పర్యంతం సుశీలగా గడపాలి. పుత్రుని కనాలన్న కాంక్ష తీరనప్పుడైనా పర పురుషుడిని కూడరాదు." మనుస్మృతి 152, 153,154,155, 156, 157, 158 శ్లోకాల సారాంశం ఇది. ఈ విధంగా మనుధర్మంలో మహిళల పట్ల చూపిన వివక్షకు అంతూపొంతూ లేదు. ఇన్ని మంత్రాలు, ఉపోద్ఘాతాలు మహిళల నెత్తి మీద తట్టలకొద్దీ కుమ్మరించాక- ఇక వారికి తమ గురించి తాము ఆలోచించే ధైర్యం ఎక్కడిది? ఓపిక ఎక్కడిది? ఎదురు తిరిగే శక్తి ఎక్కడిది?

చట్టాల దారి చట్టాలదే!

దీర్ఘకాలం పాటు సాగిన స్వాతంత్ర్య ఉద్యమం, అందులో అంతర్భాగంగా సాగిన మహిళా ఉద్యమం ఫలితంగా కొన్ని చట్టాలు అయితే వచ్చాయి. హిందూ వివాహ చట్టం, బాల్య వివాహ నిరోధ చట్టం, భారత శిక్షా స్మృతిలో వరకట్న మరణానికి సంబంధించిన కొన్ని సవరణలు వంటివి వచ్చాయి. ఎన్ని చట్టాలు ఉన్నా స్త్రీ ధర్మాలు, సాంప్రదాయాల పేరిట మహిళలను లొంగదీసే భావాలూ, భావోద్వేగాలూ కొనసాగుతూనే ఉన్నాయి. చట్టాలున్నా అవి మనువాద భావజాల నిర్లక్ష్యం వల్ల అమలుకు నోచుకోవటం లేదు. అణచివేత సూత్రాలు, వివక్ష మనుస్మృతి నిండా ఉండడంవల్లే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దానిని దగ్ధం చేశారు. ఆ బాటలో మహిళలు ముందుకు సాగాలి. తమపై హింసను పెంచే, ఈసడింపును కలిగించే భావజాలాన్ని వ్యతిరేకించాలి. సమానత్వాన్ని కోరుతూ చైతన్య పథంలో సాగాలి.

- ఎస్. పుణ్యవతి
ఐద్వా జాతీయ కోశాధికారి

తొలగని ప్రతిష్టంభన

- కాప్-29 ముసాయిదా ఒప్పందంపై వర్ధమాన దేశాల ఆగ్రహం
- వాతావరణ నిధికి 30 వేల కోట్ల డాలర్లు : సంపన్న దేశాలు

చేతులకు సంకెళ్లు వేసినట్లు చూపుతూ నిరసన తెలుపుతున్న పర్యావరణ కార్యకర్తలు

బాకూ 'క్లైమేట్ జస్టిస్' పై సంపన్న , పేద దేశాల మధ్య తలెత్తిన ప్రతిష్టంభన చివరి రోజు శుక్రవారం కూడా కొనసాగడంతో దీనిని పరిష్కరించేందుకు కాప్-29 సదస్సు అదనపు సమయం వెచ్చించింది. వాతావరణ మార్పుల విషపూరిత ప్రభావాలను ఎదుర్కొనేందుకు క్లైమేట్ జస్టిస్ కింద లక్ష కోట్ల డాలర్లు ఇవ్వాలన్న వర్ధమాన దేశాల డిమాండ్‌ను సంపన్న దేశాలు తిరస్కరించాయి. ముసాయిదా ఒప్పందంలో ఏడాదికి 25 వేల కోట్ల డాలర్లే విదిలించి చేతులు దులిపేసుకోవాలని సంపన్న దేశాలు యత్నించడంతో చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. తాజాగా ఈ సాయాన్ని 300 బిలియన్ల డాలర్లకు పెంచేందుకు యురోపియన్ యూనియన్, అమెరికా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంగీకరించాయి. ఏడాదికి 250బిలియన్ల డాలర్ల చొప్పున 2035 కల్లా 1.3 లక్షల కోట్ల డాలర్ల మేరకు నిధిని సమకూర్చగలమని సంపన్న దేశాలు చేసిన ప్రతిపాదన పట్ల వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. ఇటువంటి ప్రతిపాదనలు పేద దేశాలను అవమానపరచడమేనని పేర్కొన్నాయి. దీనిపై వాతావరణ కార్యకర్తలు కూడా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ముసాయిదాపై అంగీకారం కుదరకపోవడంతో సదస్సును కూడా కొద్దిగా పొడిగించారు. వాస్తవానికి శుక్రవారమే ఈ సదస్సు ముగియాల్సి వుంది. అయితే వచ్చే దశాబ్ద కాలానికి వాతావరణ నిధి ఏర్పాటుపై ఒక అంగీకారానికి వచ్చేందుకు ప్రయత్నించాలని, ఏకాభిప్రాయంతో ఒప్పందాన్ని ఆమోదించాలని భావించి సదస్సును పొడిగించారు. చెత్త ఒప్పందానికి అంగీకరించే కన్నా ఒప్పందం లేకపోవడమే మంచిదని వర్ధమాన దేశాలు మరోసారి స్పష్టం చేశాయి. కాప్ -29 ముసాయిదా ఒప్పందానికి వ్యతిరేకంగా సదస్సు వెలుపల శనివారం కూడా నిరసనలు హోరెత్తాయి. ఈ నిరసనల్లో వాతావరణ, పౌర హక్కుల కార్యకర్తలు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ ముసాయిదాను తిరస్కరించాల్సిందిగా వారు వర్ధమాన దేశాలను కోరారు. కాప్ 29 సదస్సు వేదిక వద్ద మౌన ప్రదర్శన నిర్వహించారు. సంపన్న దేశాల మొండితనం కారణంగా ఇది చాలా చాలా చెత్త ఒప్పందమని వారు నొక్కి చెప్పారు. ఈ మేరకు అంతర్జాతీయ సంకీర్ణ సంస్థ అయిన క్లైమేట్ యాక్షన్ నెట్‌వర్క్ (సిఎఎన్) జి 77, చైనాకు ఒక లేఖ రాసింది. సిఎఎన్‌లో 1900కి పైగా పౌర సమాజ సంస్థలు పనిచేస్తున్నాయి. లక్ష్యాన్ని సాధించేవరకు తాము ఇదే పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపింది. ప్రతిష్టంభనకు తెర దించేందుకు రాత్రంతా చర్చలు జరిగాయి. ఏడాదికి వంద బిలియన్ల డాలర్ల చొప్పును 2020వరకు ఇవ్వాలన్నది గతంలో కుదిరిన ఒప్పందం. ఆ లక్ష్యం రెండు సంవత్సరాలు ఆలస్యంగా 2022లో నెరవేరింది. 2025తో ఒప్పంద గడువు కాలపరిమితి ముగుస్తోంది. దాంతో కొత్త ఒప్పందం కోసం చర్చలు సాగుతున్నాయి. వచ్చే ఏడాది కాప్ 30 సదస్సుకు ఆతిథ్యమివ్వనున్న బ్రెజిల్ పర్యావరణ మంత్రి మరినా సిల్వా మాట్లాడుతూ, ఏడాదికి 390 బిలియన్ల డాలర్ల చొప్పున ఇచ్చేందుకు ఒత్తిడి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సవాళ్ళపై నిర్ణయం తీసుకోకుండా బాకూను వీడి వెళ్ళాలనుకోవడం లేదని ఆమె వ్యాఖ్యానించారు. 2030 కల్లా 300 బిలియన్ల డాలర్లు, 2035 కల్లా 390 బిలియన్ల డాలర్లు మొత్తాలకు చేరుకోవాల్సిన అవసరముందని ఆమె తెలిపారు.

ఇది మృత్యు శాసనం : గ్రెటా థన్‌బెర్గ్

ప్రముఖ వాతావరణ కార్యకర్త గ్రెటా థన్‌బెర్గ్ కూడా ఈ ముసాయిదాను తీవ్రంగా ఖండించారు. లక్షలాదిమంది ప్రజలకు ఇది మృత్యు శాసనం వంటిదని వ్యాఖ్యానించారు.

అదానీ గ్రూపు లావాదేవీలపై తక్షణమే దర్యాప్తు : ఎఐకెఎస్ డిమాండ్

న్యూఢిల్లీ : గౌతమ్ అదానీ ముడుపుల వ్యవహారం అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను దెబ్బ తీసిందని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) విమర్శించింది. దేశంలోని ప్రభుత్వ రంగ మౌలిక సదుపాయాలకు సంబంధించి అదానీ గ్రూపు చేసుకున్న ఒప్పందాలు, జరిపిన లావాదేవీలన్నింటిపై తక్షణమే కేంద్రం విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం అదానీ, ఆయన అనుచరులు ఇచ్చిన వేల కోట్ల ముడుపుల వ్యవహారంతో అదానీ గ్రూపు పాల్పడుతున్న విస్తృత అవినీతి కార్యకలాపాలను మరోసారి తెరపైకి వచ్చాయి. ఆకర్షణీయమైన ఒప్పందాలను కుదుర్చుకోవడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రభావితం చేయగల సామర్థ్యం వారికి వుందని విమర్శించింది. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలె, విజూ కృష్ణన్ ఒక ప్రకటన జారీ చేశారు. దేశీయంగా విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వేలు, ఆహార రంగాల్లో ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలపై సమగ్ర విచారణ అవశ్యమని ఎఐకెఎస్ నేతలు పేర్కొన్నారు. అవినీతి మూలాలా చాలా లోతుగా వున్నాయని, ఆధునిక ఈస్ట్ ఇండియా కంపెనీగా అదానీ గ్రూపు అవతరించడంపై రైతులు, కార్మికులు వ్యక్తం చేసే అనుమానాలు అతిశయోక్తి కావని దీంతో తేటతెల్లమవుతోందని ఆ ప్రకటన పేర్కొంది. వివిధ రంగాల్లో అదానీ గ్రూపు వేళ్లూనుకుపోవడానికి దశాబ్ద కాలంగా అధికారంలో వున్న ప్రధాని నరేంద్ర మోడీ, అదానీకి కల్పించిన రక్షణ ఛత్రం కారణమని ఎఐకెఎస్ నేతలు విమర్శించారు. కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలను తీసుకురావడంలో నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వాలను ప్రభావితం చేయడంలో అదానీ పాత్ర ఉందని పేర్కొన్నారు.

కిరాణా ఆర్డర్‌తో పుష్ప2 టిక్కెట్స్

ప్రముఖ ఈ కామర్స్ సంస్థ 'బ్లింక్ ఇట్' తమ వినియోగదారులకు ఓ బంఫర్ ఆఫర్ ప్రకటించింది. తమ యాప్‌లో గ్రాసరీలు (కిరాణా సామాన్లు) ఆర్డర్ చేసుకున్న వారికి అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప 2' చిత్రం టికెట్ ఫ్రీగా ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. 'పుష్ప 2' డిసెంబర్ 05 ప్రేక్షకుల ముందుకు రానుంది.

'మిస్ యు' ట్రైలర్ విడుదల

సిద్ధార్థ్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిస్ యూ'. ఎన్. రాజశేఖర్ రూపొందిస్తున్న ఈ సినిమా ఈ నెల 29న తెలుగు, తమిళ్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం శనివారం ట్రైలర్‌ని రిలీజ్ చేసింది. లవ్, కామెడీ, యాక్షన్ అంశాలతో ఈ సినిమా రూపొందినట్టు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది.

12 భాషల్లో ప్రసార భారతి 'వేవ్స్'

కేంద్రప్రభుత్వ ప్రసార భారతి-భారత్‌నెట్ వర్క్ సంస్థతో కలిసి వేవ్స్ ఓటీటీని ప్రారంభించింది. ఇందులో ఇంగ్లీషు, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, బెంగాలీ, గుజరాత్, పంజాబీ, అస్సామీ తదితర 12 భాషల్లో 10కిపైగా వివిధ రకాల ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలను ప్రసారం చేయనుందని వేవ్స్ ఓటీటీ సంస్థ నిర్వాహకులు తెలిపారు.

రెండోరోజు మనదే!

- జైస్వాల్, రాహుల్ అర్ధసెంచరీలు
- ఇండియా రెండో ఇన్నింగ్స్ 172/0
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 104ఆలౌట్

జైస్వాల్-రాహుల్ తొలి వికెట్‌కు 172పరుగుల భాగస్వామ్యం

పెర్త్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు భారీ ఆధిక్యత దిశగా దూసుకెళ్తోంది. తొలిరోజు కేవలం 150పరుగులకే కుప్పకూలిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో 172పరుగులకు వికెట్లేమీ నష్టపోకుండా నిలిచింది. ఆసీస్ బ్యాటర్లు తడబడిన చోట ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(90), కేఎల్ రాహుల్(62)లు వికెట్ పడకుండా అడ్డుకున్నారు. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని అలవోకగా ఎదుర్కొన్న ఈ జోడి అజేయ అర్ధ శతకాలతో కంగారూ బౌలర్లను కంగారెత్తించింది. రెండోరోజు పెర్త్ స్టేడియం బ్యాటర్లకు అనుకూలించడంతో భారత బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడారు. రెండో రోజు ఆట ముగిసే సరికి భారత జట్టు వికెట్ కోల్పోకుండా 172 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 67పరుగులతో రెండో రోజు ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు 79పరుగులకే 9వికెట్లు కోల్పోయింది. చివరి వికెట్‌కు స్టార్క్- హేజిల్‌వుడ్ 25పరుగులు జతచేయడంతో ఆసీస్ జట్టు సెంచరీ మార్క్‌ను దాటగల్గింది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా(5/30), హర్షిత్ రానా(3/48), సిరాజ్(2/20)ల ధాటికి ఆసీస్ లంచ్‌లోపే కుప్పకూలింది. దాంతో టీమిండియాకు 46పరుగుల కీలక ఆధిక్యం లభించింది. ఆ తర్వాత టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించి ఆస్ట్రేలియా పేసర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా.. ఏ పొరపాటు చేయకుండా ఓపెనర్లు యశస్వీ రాహుల్, కేఎల్ రాహుల్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. లియాన్‌ను సైతం సమర్ధంగా ఎదుర్కొన్న రాహుల్, యశస్వీలు అర్ధ శతకాలతో కదం తొక్కారు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్ ఎన్ని ఎత్తులు వేసినా ఫలించలేదు. దీంతో రెండోరోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు 172 పరుగులు చేసింది. టీమిండియాకు ఇప్పటికే 218 పరుగుల ఆధిక్యత లభించింది.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: 150ఆలౌట్

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 104ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బ్యాటింగ్) 90, కెఎల్ రాహుల్ (బ్యాటింగ్) 62, అదనం 20. (57ఓవర్లలో) 172పరుగులు.

బౌలింగ్: స్టార్క్ 12-2-43-0, హేజిల్‌వుడ్ 10-5-9-0, కమిన్స్ 13-2-44-0, మిఛెల్ మార్ష్ 6-0-27-0, లియాన్ 13-3-28-0, లబూషేన్ 2-0-2-0, హెడ్ 1-0-8-0.

నేడు ఐపిఎల్ వేలం

దుబాయ్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) వేలం నేడు, రేపు జరగనుంది. యుఎఇలోని జెడ్డా వేదికగా జరిగే ఈ మెగా వేలం బరిలో మొత్తం 577మంది ఆటగాళ్లు నిలిచారు. 2025 ఐపిఎల్ సీజన్‌కు సంబంధించి 10 ఫ్రాంచైజీలు కలిపి 204మంది ఆటగాళ్లను, ఇందులో 70మంది విదేశీ ప్లేయర్లను తప్పనిసరిగా కొనుగోలు చేసుకోవాల్సి ఉంది. 10 ఫ్రాంచైజీల వద్ద రూ.641.50కోట్ల నగదు మిగిలి ఉండగా.. తొలిరోజు వేలం మధ్యాహ్నం 3.30గం॥ల నుంచి ప్రారంభం కానుంది. 2025 సీజన్‌కు సంబంధించి మొత్తం 1574మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకోగా.. షార్ట్‌లిస్ట్‌లో 577మంది ఆటగాళ్లు మాత్రమే నిలిచారు. ఇందులో 367మంది భారత ఆటగాళ్లు కాగా.. 210మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్‌తోపాటు అమెరికాలో భారత సంతతికి చెందిన సౌరభ్ నేత్రావాల్కర్, ముంబయి వికెట్ కీపర్ హార్దిక్ తామోర్ కూడా ఉన్నారు. రూ.2కోట్ల కనీస ధరతో మొత్తం 81మంది ఆటగాళ్లు బరిలో నిలువగా.. వీరిలో లిస్ట్-1, లిస్ట్-2 ప్లేయర్లతోపాటు డేవిడ్ మిల్లర్ కూడా ఆ కోటాలోనే ఉన్నాడు.

రాబోయే మూడేళ్లకు ఐపిఎల్ షెడ్యూల్ ఇదే..!

వచ్చే ఏడాది ఐపిఎల్ షెడ్యూల్‌ను బిసిసిఐ ఖరారు చేసింది. 2025 ఐపిఎల్ మార్చి 14 నుంచి మే 25వరకు జరగనున్నట్లు ఫ్రాంచైజీలకు బిసిసిఐ సమాచారం అందించింది. అలాగే 2026, 2027 సీజన్లకు సంబంధించి కూడా షెడ్యూల్‌ను ఫ్రాంచైజీలకు తెలియజేసింది. ఆదివారం జెడ్డా వేదికగా ప్రారంభంకానున్న ఆటగాళ్ల మెగా వేలం దృష్ట్యా షెడ్యూల్ వివరాలు వెల్లడించినట్లు బిసిసిఐ పేర్కొంది. ఫ్రాంచైజీలకు బోర్డు అందించిన సమాచారం ప్రకారం మార్చి 15-మే 31 వరకు 2026 సీజన్.. మార్చి 14-మే 30 వరకు 2027 సీజన్‌ను నిర్వహించనుంది. మూడు సీజన్ల ఫైనల్స్ ఆదివారమే జరగనున్నట్లు అందులో పేర్కొంది.

లిస్ట్-1: పంత్, శ్రేయస్, బట్లర్, అర్ష్‌దీప్, రబడా, స్టార్క్

లిస్ట్-2: కెఎల్ రాహుల్, చాహల్, లివింగ్‌స్టోన్, మిల్లర్, షమీ, సిరాజ్.

ఫ్రాంచైజీల వద్ద మిగిలి ఉన్న నగదు..

పంజాబ్ కింగ్స్	: రూ.110.5కోట్లు
రాజస్తాన్ రాయల్స్	: రూ.41కోట్లు
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	: రూ.83కోట్లు
ఢిల్లీ క్యాపిటల్స్	: రూ.73కోట్లు
లక్నో సూపర్‌జెయింట్స్	: రూ.69కోట్లు
గుజరాత్ టైటాన్స్	: రూ.69కోట్లు
చెన్నై సూపర్‌కింగ్స్	: రూ.55కోట్లు
కోల్‌కతా నైట్‌రైడర్స్	: రూ.51కోట్లు
ముంబయి ఇండియన్స్	: రూ.45కోట్లు
సన్‌రైజర్స్ హైదరాబాద్	: రూ.45కోట్లు

సెమీస్‌లో సాత్విక్-చిరాగ్ ఓటమి

చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ

షెన్‌జెన్(చైనా): చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. సెమీస్‌కు చేరిన డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ జంట ఫైనల్‌కు చేరడంలో విఫలమయ్యారు. శనివారం జరిగిన సెమీస్‌లో సాత్విక్-చిరాగ్ 18-21, 21-14, 16-21తో కొరియాకు చెందిన జిన్-సియో చేతిలో పోరాడి ఓడారు. ఈ మ్యాచ్ సుమారు గంటా 14నిమిషాలసేపు సాగింది.

పోరాడి ఓడిన తెలుగు టైటాన్స్

ప్రొ కబడ్డీ సీజన్-11

నోయిడా: ప్రొ కబడ్డీ సీజన్-11లో తెలుగు టైటాన్స్ వరుస విజయాలకు బ్రేక్ పడింది. రెండోసారి వరుసగా హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళున్న టైటాన్స్ శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్ చేతిలో ఓటమిపాలైంది. చివరి పాయింట్ వరకు ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో తెలుగు టైటాన్స్ 28-31 పాయింట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. టైటాన్స్ రైడర్ విజయ్(15పాయింట్లు) సత్తా చాటగా.. ఆశీశ్(7) రైడ్‌లో, అంకిత్ ట్యాకిల్స్‌లో మెరిసారుగిక గుజరాత్ జట్టులో పార్థీక్(11), గుమన్(5)రైడ్స్‌లో రాణించారు. గుజరాత్ జట్టు రెండుసార్లు టైటాన్స్‌ను ఆలౌట్ చేయడంతో ఆ జట్టుకు విజయం దక్కింది. దీంతో టైటాన్స్ 13మ్యాచ్‌లు ముగిసేసరికి 43పాయింట్లలో 2వ స్థానంలోనే కొనసాగుతోంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68